సాక్షి 24|7

గుంటూరు

మంగళవారం 2-1-2018

భార్యాభర్తల బలవన్మరణం

- అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపం
- ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య
- అనాథగా మిగిలిన కుమార్తె

2లో

ప్రాణం తీసిన 'సెల్ఫీ' మేనియా

- సెల్ఫీ తీసుకుంటూ కాలువలో పడిన యువకుడు
- సాగర్ కుడికాలువ వద్ద ఘటన
- ముమ్మరంగా గాలింపు చర్యలు

7లో



తొమ్మిది నెలలు నిండారా మోసిన బిడ్డను నిండుగా ప్రేమతో చేతుల్లోకి తీసుకుని ముద్దాడాలని ప్రతి తల్లీ భావిస్తుంది.. నవజాత శిశువును తాకి స్పర్శానురాగాల్లో మునిగితేలాలని ఆరాటపడుతుంది.. అందుకు ఎన్ని ఆరోగ్య సమస్యలనైనా ఆనందంగా ఎదుర్కొంటుంది.. ఒక ప్రాణం వెలుగు చూడాలని ఆశపడి తన ప్రాణాన్ని కూడా పణంగా పెట్టడానికి సిద్ధపడుతుంది. అలాంటి 'అమ్మ'తనపు సంకల్పానికి కాస్తంత భరోసా ఇవ్వలేకపోతోంది మన వైద్యారోగ్యశాఖ. ఇటీవల వెల్దుర్తి మండలం గంగలకుంటకు చెందిన ఓ నిండు గర్భిణి వెంకట్రావమ్మ ఆర్టీసీ బస్సులో ప్రసవించడం వైద్యారోగ్యశాఖకు అపఖ్యాతి తెచ్చిపెట్టింది.



ఆర్టీసీ బస్సులో ప్రసవించిన వెంకట్రావమ్మ (ఫైల్)

అమ్మకు లేదు భరోసా

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో గైనకాలజిస్టుల కొరత
- పల్నాడు ప్రాంతంలోని పీహెచ్‌సీల్లో కాన్పులు జరగని దుస్థితి
- వైద్యం అందక ఇబ్బందులు

2లో

'జన్మభూమి'లో పింఛన్లకు మంగళం!





నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు

- 11 తేదీ వరకూ గ్రామాల్లో సభలు
- జిల్లాలో సుమారు 60 వేలకు పైగా పింఛను దరఖాస్తులు
- లబ్ధిదారులు నిలదీసే అవకాశం ఉన్నందున నిలిపివేత
- డివిజన్ల వారీగా ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల నియామకం
- ప్రత్యేకంగా రోజూ ఓ అంశంపై చర్చించాలని నిర్ణయం

2లో

పుస్తక సంబరం

29వ పుస్తక మహోత్సవం సోమవారం విజయవాడలోని స్వరాజ్యమైదానంలో ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సీఎం చంద్రబాబు ఈ పండుగను ప్రారంభించగా, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు ముగ్గురు కలిసి చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యం.



9లో





వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

గ్రాండ్ వెల్‌కమ్

నూతన సంవత్సరానికి జిల్లా ఘనస్వాగతం పలికింది. ఆదివారం అర్ధరాత్రి 2018కు వెల్‌కమ్ చెప్పిన యువత తెల్లవారుజాము వరకూ రోడ్లపై సందడి చేసింది. కేక్ కటింగ్‌లు, డీజే డ్యాన్సులు, హుషారెత్తించే మ్యూజిక్‌తో ప్రతి ఒక్కరూ కేరింతలు కొట్టారు. రోడ్లన్నీ కిటకిటలాడాయి.

13లో

‘జన్మభూమి’లో పింఛన్లకు మంగళం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ శశిధర్, పక్కన జేసీ కృతికా తదితరులు

సాక్షి,అమరావతి బ్యూరో: జిల్లాలో మంగళవారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకూ గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగనున్నాయి. ఇప్పటికే గుంటూరు కార్పొరేషన్, మున్సిపాలిటీలు, మండల స్థాయి అధికారులు సభలు జరిగే డివిజన్లు, వార్డులు, పంచాయతీ వివరాలను విడుదల చేశారు. ఐదో విడత జన్మభూమిలో ప్రతిరోజు ఓ అంశంపై దృష్టి సారించేలా ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. అయితే.. ఈ సారి జరిగే గ్రామసభల్లో ప్రభుత్వం పింఛన్ల పంపిణీని పక్కన పెట్టేస్తున్నట్లు సమాచారం. దరఖాస్తులు ఎక్కువగా ఉండటంతో అర్హులు నిలదీసే అవకాశం ఉన్నందున ఈ మేరకు నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిసింది.

60,000కు పైగా దరఖాస్తులు..

జిల్లాలో అన్నిరకాల పింఛన్ల కోసం ప్రభుత్వానికి 52,000 దరఖాస్తులు అందాయి. ఇవికాక అదనంగా మరో 10,000 దరఖాస్తులు మండలాల స్థాయిలో పెండింగ్ ఉన్నట్లు సమాచారం.

ఒక్కో నియోజకవర్గానికి 2000 చొప్పున ఒక్కో ప్రత్యేక అధికారి జన్మభూమి సభలో అప్పటికప్పుడు 100 మందికి పింఛన్ ఇవ్వాలనేది ప్రభుత్వం ఉద్దేశం. కానీ.. దరఖాస్తులు చాలా ఎక్కువగా ఉండటం, అర్హులైన వారంతా జన్మభూమి సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీసే అవకాశం ఉన్నందున వీటి పంపిణీని నిలిపివేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం తిరిగి విధి విధానాలను రూపొందించి, ఉగాది లోపు పంపిణీ చేసేందుకు యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

నాలుగో విడత జన్మభూమిలో..

ప్రభుత్వం 2017 జనవరిలో కుటుంబ వికాసమే ధ్యేయంగా 15 అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని జన్మభూమి గ్రామ సభలు నిర్వహించింది. అధికారులు అప్పటి సభలను కేవలం రేషన్ కార్డులు, పింఛన్ల జారీకే పరిమితం చేవారు. గృహ నిర్మాణ శాఖకు 9,591, పౌర సరఫరాలశాఖకు 23,153, పేదరిక నిర్మూలన సంస్థకు 15,790, మున్సిపాలిటీలకు 1,533 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువ ఆర్థిక అంశాలకు సంబంధించిన దరఖాస్తులకు పరిష్కారం లభించనే లేదు. నాలుగో విడత జన్మభూమిలో ఇచ్చిన రేషన్‌కార్డులు, పింఛన్ల పంపిణీ తప్ప కొత్తగా ప్రభుత్వం ఇచ్చిందేమి లేదు. గతంలో 59,922 దరఖాస్తులు రేషన్‌కార్డుల కోసం వచ్చాయి. అందులో 4,285 దరఖాస్తులను అనర్హమైనవిగా అధికారులు గుర్తించారు. మిగిలిన వాటిని ఐదో విడత జన్మభూమిలో ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇతర సమస్యలతో పాటు గ్రామాల్లో భూసమస్యలు కూడా కుప్పలు తెప్పలుగా ఉండటంతో అధికార పార్టీ నేతలకు ప్రజల నుంచి చుక్కెదరయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రత్యేక సమీక్ష..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం కలెక్టర్ కోన శశిధర్‌తో పాటు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ‘జన్మభూమి–మా ఊరు’ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని, విజయవంతం చేయాలని సీఎం వారికి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. గుంటూరు నగర పరిధిలోని 62 వార్డుల్లో సభలు నిర్వహించేందుకు కమిషనర్ అనురాధ ఆరు బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక అధికారులను నియమించారు. జిల్లా అధికారులు మండలాల్లోనూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు.

రేషన్ కార్డులను పంపిణీ చేస్తాం

గుంటూరు వెస్ట్: జిల్లాలో 2016 జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డులకు గాను 56,922 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో 20,119 కార్డులను మంగళవారం నుంచి ప్రారంభమయ్యే ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన 31,870 రేషన్ కార్డులను వివిధ కారణాలతో నిలిపివేశారన్నారు. ఈ కార్డులతో లబ్ధిదారులు జనవరి నుంచి ఇచ్చే చంద్రన్న కానుకలు తీసుకోవచ్చన్నారు.

అంశాల వారీగా షెడ్యూల్ ఇదీ..

మంగళవారం కార్యాక్రమాల్లో వెల్ఫేర్ స్కీంలు, 3న ‘ఆరోగ్యం– ఆనందం’ 4న స్వచ్ఛాంధ్రప్రదేశ్, 5న విద్యా–వికాసం, 6న మౌలిక సదుపాయాలు, 7న సహజ వనరులు– అభివృద్ధి’, 8న వ్యవసాయానుబంధ రంగాలు’, 9న సుపరిపాలన– టెక్నాలజీ వినిమోగం, 10న పేదరికంపై గెలుపు, 11న ఆనందలహరి జరుగనున్నాయి. కార్యక్రమాల పర్యవేక్షణకు గాను గుంటూరు డివిజన్‌కు డి.వరప్రసాద్ (ఐఏఎస్), గురజాలకు ఎల్.శ్యామూల్ అనంద్ (ఐఏఎస్), తెనాలికు బి.ఎన్.ఎ.మూర్తి (ఐఎఫ్ఎస్), నరసరావుపేటకు డాక్టర్ వాణి మోహన్ (ఐఏఎస్) నియమితులయ్యారు.

ఆగ్రహావేశాలకు లోను కావొద్దు!

కలెక్టర్ కోన శశిధర్



గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ శశిధర్, పక్కన ఎస్పీ విజయారావు

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు): ప్రజలు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలే కానీ, ఆగ్రహావేశాలకు గురై హింసలో భాగస్వాములు కాకూడదని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ సూచించారు. మండల పరిధిలోని పెదగొట్టిపాడులో ఇరువర్గాలకు మధ్య ఘర్షణ జరిగిన నేపథ్యంలో సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోన శశిధర్, అర్బన్ ఎస్పీ విజయారావు గ్రామంలో పర్యటించారు. ఇరువర్గాలకు చెందిన వారితో చర్చించారు. సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషనులో కలెక్టర్ శశిధర్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఉండాలని అంతా కలిసి మెలిసి స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలన్నారు. వివాదాలు సృష్టించొద్దని సూచించారు. తప్పు చేసిన వారిని వదలబోమని, చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని స్పష్టం చేశారు. అర్బన్ ఎస్పీ విజయారావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూడాలన్నారు. గొడవలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు.

దంపతుల ఆత్మహత్య

- అనారోగ్య కారణాలతో ఉరి వేసుకుని బలవన్మరణం
- దేచవరంలో ఘటన



ఏరువ రత్నారెడ్డి మృతదేహం

నకరికల్లు(సత్తెనపల్లి): అనారోగ్య కారణాలతో భార్యాభర్తలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని దేచవరం గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఏరువ రత్నారెడ్డి(40), ఏరువ అనిత(35) భార్యాభర్తలు. కొంతకాలంగా వారిద్దరూ తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. నూతన వత్సర శుభవేళ గ్రామంలో విషాదం నెలకొంది. మృతి చెందిన రత్నారెడ్డి, అనిత దంపతులకు ఒక్కగానొక్క కుమార్తె ఉంది. ప్రస్తుతం ఆమె ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఆమె రోదన చూపరులను కంటతడి పెట్టించింది.

ప్రతి ఇంట్లో నవ కాంతులు నిండాలి

పట్నంబజార్(గుంటూరు): నూతన సంవత్సరం ప్రతి ఇంట్లో నవకాంతులు నింపాలని వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు రావి వెంకటరమణ ఆకాంక్షించారు. నగరంలోని అరండల్‌పేట పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన పార్టీ గుంటూరు పార్లమెంట్ సెగ్మెంట్ సమన్వయకర్త లావు కృష్ణదేవరాయలు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారి రోశయ్య, రాష్ట్ర కార్యదర్శులు మేకతోటి సుచరిత, లేళ్ల అప్పిరెడ్డి, మందపాటి శేషగిరిరావు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా, సంయుక్త కార్యదర్శి షేక్ గులాం రసూల్‌తో కలిసి నూతన సంవత్సర వేడుక నిర్వహించి మాట్లాడారు. అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మట్లాడుతూ నవ వసంతంలో ప్రజలు మేలు జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అమ్మకు లేదు భరోసా

సాక్షి, గుంటూరు:

గుంటూరు జిల్లాలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రితో పాటు తెనాలిలో జిల్లా వైద్యశాల, రెండు ఏరియా ఆసుపత్రులు, 18 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 86 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. అయితే వైద్యుల నిర్లక్ష్యం, ఆసుపత్రుల్లో ఆపరేషన్ థియేటర్లలో వసతుల లేమి, వైద్య పరికరాల కొరత వంటి కారణాలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు సక్రమంగా జరగడం లేదు. దీంతో నిరుపేద గర్భిణులు కూడా ఆర్థిక స్థోమత లేకపోయినా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ వైద్యశాలల్లో గైనకాలజిస్టులు లేకపోవడం, సాంకేతిక పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఆసుపత్రికి వెళితే ‘సిజేరియనే’..

ప్రైవేటు వైద్యులు ధనార్జనే ధ్యేయంగా సిజేరియన్ కాన్పులు చేస్తుండటంతో ఎన్నో కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోంది. గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు అందిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేమంగా ప్రసవం జరిగేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది చూడాల్సి ఉండగా ఎక్కువ మంది గర్భిణుల సంరక్షణను పట్టించుకోవడం లేదు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో వైద్యులు అందుబాటులో ఉండకపోవడం, ఆపరేషన్ థియేటర్లు సైతం అధ్వానంగా మారడంతో ఆసుపత్రులకు వెళ్లేందుకు గర్భిణులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం లేకుండా పోతోంది.

మారుమూల ప్రాంతాల్లో సేవలు గగనం..

మాచర్ల, వినుకొండ, గురజాల, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని తండాలు, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో నిరుపేదలకు సరైన వైద్యసేవలు అందడం లేదు. ఇందుకు కారణాలు ఏమైనా అంతిమంగా గర్భిణులకు అన్యాయం జరుగుతోంది. కొన్నిసార్లు ప్రాణాలు పోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల రూరల్, విజయపురిసౌత్, వినుకొండ నియోజకవర్గంలోని ఈపూరు, బొల్లాపల్లి వంటి మారుమూల మండలాల నుంచి జిల్లా కేంద్రమైన గుంటూరు జీజీహెచ్‌కు ప్రసవం కోసం రావాలంటే సుమారు 120 నుంచి 150 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వస్తోంది. స్థానికంగా మెరుగైన వైద్య సేవలు అందితే తప్ప వారికి మేలు జరిగే అవకాశం లేదు.

ఆర్టీసీ బస్సులోనే ప్రసవం..

ఇటీవల వెల్దుర్తి మండలం గంగలకుంటకు చెందిన మల్లాది వెంకట్రావమ్మకు అనే మహిళకు నెలలు నిండి కుటుంబ సభ్యులను తీసుకుని ప్రసవం కోసం శిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. ప్రసవానికి మరో నెల రోజుల సమయం పడుతుందంటూ వైద్యులు చెప్పడంతో వెనుదిరిగారు. అయితే.. స్థానికుల సూచనలతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యులు ప్రసవం కష్టతరంగా ఉంటుందని, గుంటూరు జీజీహెచ్‌కు వెళ్లాల్సిందేనని సూచించారు. ప్రైవేటు వాహనం సమకూర్చుకుని గుంటూరుకు తీసుకువచ్చే వెసులుబాటు లేక నిండు గర్భిణిని ఆర్టీసీ బస్సులో గుంటూరుకు బయల్దేరాల్సి వచ్చింది. మార్గమధ్యంలో రాజుపాలెం వద్దకు వచ్చేసరికి నొప్పులు ఎక్కువ కావడంతో తోటి ప్రయాణికులు సహకరించడంతో ప్రసవం సుఖాంతమైంది. అనంతరం వారిని సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలోనూ మాచర్ల నుంచి ఓ గర్భిణి ఇలాగే గుంటూరుకు వస్తుండగా పరిస్థితి విషమించి మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. ఇప్పటికైనా వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి గర్భిణులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లావాసులు కోరుతున్నారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

Main Sponsor
విజయ్ డిజిటల్
సమర్పిస్తున్నాం

Supported by విజేత Fresh Healthy Living

Powered by Options the new face of smart phones

ఈ పేజీలో నిర్దేశించిన షాపులలో కొనుగోలు చేయండి.
లక్కీడ్రా కూపన్ పొందండి.. లక్షాధికారి కండి...
మరియు మరెన్నో కన్సులేషన్ బహుమతులు పొందండి

1వ సాక్షి పండుగ సంబరాలు
డిసెంబర్ 24-2017 నుండి జనవరి 07-2018 వరకు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి వస్తోంది.

సాక్షి పండుగ సంబరాలు గత 8 సంవత్సరాలుగా హైదరాబాద్, వైజాగ్ మరియు విజయవాడ నగరాలలో ఘన విజయం సాధిస్తూ... ఎంతో మందిని లక్షాధికారులను చేసింది. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం గుంటూరులో అతి పెద్ద షాపింగ్ ఫెస్టివల్‌ని **విజయ్ డిజిటల్** వారి సౌజన్యంతో **సాక్షి** మీ కోసం తెస్తుంది. ఈ పండుగ సంబరాలలో మీరు పాలుపంచుకుని మీ కస్టమర్లకు పండుగ ఆనందాన్ని కలుగ జేయండి.

పండుగ సంబరాల కాలంలో ఈ క్రింద సూచించిన షాపులలో షాపింగ్ చేసి ప్రతిరోజూ వారు అందించే లక్కీ కూపన్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులతో పాటు 15 రోజులు రోజూకో **లక్ష నగదు బహుమతి** కూడా గెలుచుకునే అద్వితీయ అవకాశాన్ని పొందండి.



Co-Sponsors

సరిపూడి SUZUKI గుంటూరు

హోల్‌సేల్ & రిటైల్ ఫ్యాబ్రిక్ స్టోర్
మూర్తి ఫ్యాషన్స్
లాలాపేట - అరండల్‌పేట, గుంటూరు.

CORPORATE VENTURES
THE NEW ERA IN DEVELOPMENT
A UNIT OF CORPORATE ASSOCIATES
Door No. 6-10-2/1, 10/3, Arundelpet, Guntur - 2
0863-6552444, 8101010168, 8101010169
www.corporateassociates.in

ISO 9001 : 2015
రాగూర్ మోడరన్ రా రైస్ మిల్
అమరావతి రోడ్, గుంటూరు
☎223 6299, 235 4092, 929 999 3492

GIFT Sponsors: XXX సంస్కారవంతమైన సోప్ | Smart Life Fitness Equipment & Cycles | CELKON Mobiles | TWILLS | Sree Balaji Ghee Sweets గుంటూరు | WHITE HOUSE FASHION FOR MEN | Radio Partner RED FM 93.5

గమనిక : విజయ్ డిజిటల్, విజేత సూపర్ మార్కెట్, ఆప్షన్స్ మొబైల్ షోరూమ్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రచురించిన షోరూమ్స్‌లో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి.

సాక్షి పండుగ సంబరాలు
8వ రోజు డ్రా విజేతలు
వేదిక : విజయ్ డిజిటల్, ఇన్నర్‌రింగ్‌రోడ్, గుంటూరు

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	054637	యం.డి. షాహేదా	విజేత సూపర్ మార్కెట్
మొదటి కన్సులేషన్	029312	టి.బాజీ	ఆప్షన్స్ మొబైల్
రెండవ కన్సులేషన్	052867	ఆర్.లక్ష్మి	విజేత సూపర్ మార్కెట్
మూడవ కన్సులేషన్	052639	వై.బ్రహ్మయ్య	విజేత సూపర్ మార్కెట్
నాల్గొవ కన్సులేషన్	027988	యం.వెంకట శ్రీరాజ్	విజేత సూపర్ మార్కెట్
ఐదవ కన్సులేషన్	054203	యస్. అమూల్య	విజేత సూపర్ మార్కెట్

సాక్షి పండుగ సంబరాలు
9వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక : ISO 9001 : 2015 రాగూర్ మోడరన్ రా రైస్ మిల్ ఐ.డి. హాస్పిటల్ ఎదురు, అమరావతిరోడ్, గుంటూరు.

ఎంత కొంటే.. అంత ఉచితం...
భారీ డిస్కౌంట్లు - అతి తక్కువ ధరలు
2000/- కొనుగోలుపై 300/- స్పాట్ షాపింగ్ ఫ్రీ...
మూర్తి ఫ్యాషన్స్
లాలాపేట - అరండల్‌పేట, గుంటూరు.

తులసీ'స్ డెంటిస్ట్రీ
9/1 అరండల్‌పేట, గుంటూరు-2
8374827999, 0863-2251345
డా॥ కె. తులసీ కుమార్ రెడ్డి M.D.S.,
Oral & Maxillofacial Surgeon

VSL CERA TILE GALLERY
RRV Complex 1st Floor, Amaravathi Road, Nagaralu, GUNTUR.
Cell: 9640294656, 9711434043



AVAIL EXCLUSIVE NEW YEAR OFFER
Upto 30% Off On Memberships
CALL: 09492 14453
OPP. DON BOSCO, GUNTUR
JOIN F45! WIN 1 LAKH LUCKY DRAW
F45 TEAMTRAINING LIFECHANGING F45 Training

స్మార్ట్‌ఫోన్ కొనండి లక్షాధికారి కండి.
BAJAJ FINSERV CAPITAL FIRST
రాయల్ సెల్యూలర్
ఉమెన్స్ కాలేజీ ఎదురు, సాంబశివరావుపేట, గుంటూరు
బ్రాంచ్: బ్రాడీపేట 4/7, గుంటూరు, సెల్: 9885179264

SURYA CEM
31 YEARS
DELIGHT CHEMICALS PVT. LTD. PIDUGURALLA

శుభమ్ కలుగుగాక
Triplex వారి నాణ్యమైన ఉత్పత్తులు ఇప్పుడు తక్కువ ధరలలో...
XXX HI-POWER డిటర్జెంట్ పౌడర్
పాత రేటు రూ 75/- ఇప్పుడు కేవలం రూ 60/- మాత్రమే
e-mail: bccppl@gmail.com

సాక్షి పండుగ సంబరాల ప్రకటనల కొరకు సంప్రదించండి.
సెల్ : 9912220746, 9912220356

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196



ఆధ్యాత్మికం :

మండలంలోని ఖాజీపాలెం కాశీవిశ్వనాథస్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

వైద్యం..

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సాధారణ వ్యాధులకు చికిత్స, దంత వైద్యం, పిప్పి పళ్ళను ఉచితంగా పీకడం, ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, కాన్పులు చేయడం జరుగుతుందని పిట్టలవానిపాలెం క్లస్టర్ డాక్టర్ రాధిక తెలిపారు. అన్ని రకాల రక్తపరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. హెచ్‌బి, హెపటైటిస్–బి, బ్లడ్‌గ్రూపు, బ్లడ్ షుగర్, టైఫాయిడ్, మలేరియా, యూరిన్ ఎనాలసిస్ లాంటి రక్త పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

కరెంటు బిల్లులు..

మండలంలోని భవనంవారిపాలెం గ్రామంలో మంగళవారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

దళారుల దండా

- ధాన్యం వ్యాపారంలో చేతివాటం
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- గిట్టుబాటు ధర లేక రైతుల అవస్థలు

బాపట్లటౌన్: కష్టమొకరిది..సుఖం మరొకరిది అ న్న చందంగా తయారైంది రైతుల పరి స్థితి. ఆరుగాలం పండించిన పంటలను దళారులు తక్కువ ధరకు దోచుకోవడంతో రైతన్నలు కుదేలవుతున్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఊదరగొడుతున్న అధికారపార్టీ నాయకులు పం టకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఘో రంగా విఫలమవుతున్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ నేటి వరకు ఒక్క గింజ ధా న్యాన్ని కూడా కొనుగోలు చే సిన దాఖలాలు కనిపించడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా నేటివరకు ఏ ఒక్క గ్రామాల్లో కూడా రైతులకు అవగాహన కల్పిం చడం లేదు.

ఉపయోగం లేని కొనుగోలు కేంద్రాలు..

బాపట్ల వ్యవసా య మార్కెట్‌యార్డులో గత నెలరో జుల క్రితమే ప్ర జాప్ర తినిధులు ధా న్యం కొనుగోలు కేం ద్రాన్ని ప్రారం భించారు. అయితే కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇచ్చే మద్దతు ధరను ప్రకటించారు. ప్రస్తుతం ఎన్‌ఎల్‌ఆర్ రకం ధాన్యం 76 కేజీల బస్తా రూ. 1192.50 అయితే రైతు పొలం లోని ధాన్యాన్ని కాటా వేయించి, మిల్లుకు చేర్చినందుకు బాడుగతో కలిపి బస్తా రూ. 50 మేర ఖర్చు అవుతుంది. ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరతో పోలిస్తే రైతుకు బస్తాకు రూ. 1150 మాత్రమే మిగులుంది. అయితే గతేడాది రైతులు ఎన్‌ఎల్‌ఆర్ రకం బస్తా రూ. 1180 నుంచి 1230 వరకు విక్రయించుకున్నారు. దీంతో ఈ ఏడాది ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు ధాన్యం విక్రయించేందుకు ఆసక్తి చూపడం లేదు.


గిట్టుబాటు ధర లేకపోవడంతో పొలాల్లోనే నిలిచిపోయిన వరికుప్పలు

దళారుల దందాను అరికట్టేనా...?

ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ పొలాల్లోని ధాన్యాన్ని మార్కెట్‌యార్డుకు చేర్చడం రైతుకు కష్టతరంగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు మార్కెట్‌లో ఉన్నరేటును బయటపెట్టకుండా ఆయా ప్రాంతాల్లో ఒక్కొ బస్తాకు రూ. 40 నుంచి 70 వరకు లాభాలను అర్జిస్తున్నారు. దీనికితోడు రైస్ మిల్లర్స్ ఉన్నరేటు బయటకు ప్రకటించకపోవడంతో నష్టపోతున్నామని తెలిసినప్పటికీ రైతులు దళారులనే ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిసారించి రైతులు పండించిన పంటను మార్కెట్‌యార్డుకు తరలించే విధంగా చర్యలు చేపడితే రైతుకు మేలుజరిగే అవకాశం ఉంది.

యూటీఎఫ్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ


క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరిస్తున్న ఎంఈవో మనోరంజని

కర్లపాలెం: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంఈవో టీవీ మనోరంజని తెలిపారు. మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం జరిగిన యూటీఎఫ్ మండల కార్యవర్గ సమావేశంలో నూతన క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు. ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉపయోగపడే విధంగా విలువైన సమాచారంతో క్యాలెండర్లు, డైరీలు రూపొందించి అందజేయటం అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయులందరూ ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎ.నాగేశ్వరరావు,నాయకులు వెంకటేశ్వరరెడ్డి, నవరత్నకుమారి, సీహెచ్ ప్రభాకర్, రమేష్ ఉన్నారు.

టెన్త్‌లో మెరుగైన ఫలితాలే లక్ష్యం

ఎంపీడీవో మహబూబ్ సుభాని

చెరుకుపల్లి: ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యమని మం డల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీలను ఎం ఈవో అల్లపర్తి ఆంజనేయులతో కలిసి ఆయన ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మా ట్లాడుతూ.. ఉపాధ్యాయుల కృషికి పీఆర్‌టీయూ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి కాటూరి కిషోర్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ లచ్చి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, ఆధ్యక్షులు ఆర్‌ఎస్‌ఎస్ భాస్కరుడు, దివి రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ

బాపట్ల	
రంగీలా	అలంకార్
దువ్వాడ జగన్నాథం	అన్నపూర్ణ
హలో	శ్రీనివాస
ఖాజీపాలెం	
సప్తగిరి ఎల్‌ఎల్‌బి	విజయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
పిట్టవానిపాలెం	
ఇంద్రసేన	వెంక్రటామా పిక్చర్ ప్యాలెస్
కర్లపాలెం	
టెన్	తిరుమల వెంకటేశ్వర

వైఎస్సార్ సీపీ విజయమే ఈ ఏడాది లక్ష్యం

ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ఈ ఏడాది పార్టీ శ్రేణులు పని చేయాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలతో బాపట్ల కార్యాలయం సోమవారం కళకళలాడింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం బధిరుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టి కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాశరరావు, దొంతిబోయిన సీతారామిరెడ్డి, కోకి రాఘవరెడ్డి, షేక్‌బాజీ, మున్సిపల్ ప్రతిపక్షనేత షేక్.సయ్యద్ పీర్, కౌన్సిలర్లు గొర్రుముచ్చు పుష్పరాజ్యం, గేరా యేషయ్య, పార్టీ నాయకులు సయ్య ద్ హుసేన్, ఆట్ల ప్రసాద్‌రెడ్డి, ఉయ్యూరులీలాశ్రీనివాసరెడ్డి,దొంతిబోయిన జయభారత్‌రెడ్డి,మండే విజయ్‌కుమార్, బడుగు నాగేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, పోలీ సులు, విద్యాశాఖాధికారులు, అంగన్‌వాడీలు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.


న్యూఇయర్ వేడుకల్లో ఎమ్మెల్యే కోన రఘుపతి

కాల్వలో ధాన్యపు లారీ బోల్తా

రేపల్లె: లారీ అదుపుతప్పి బ్యాంక్ కెనాల్ బోల్తాపడిన సంఘటన మండలంలోని పెనుమడి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పీవీపాలెం వైపు నుంచి పెనుమూడి మీదుగా కృష్ణా జిల్లా వైపు ఆదివారం అర్ధరాత్రి దాటినా తర్వాత వెళ్తున్న లారీ అదుపుతప్పి కాల్వలో బోల్తాపడింది. వెంటనే స్పందించిన పోలీసు సిబ్బంది కాల్వలో పడిన లారీని, డ్రైవర్‌ను బయటకు తీయించారు. డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ పొన్నూరుకు చెందిన కాలేషావలిగా గుర్తించామని ఎస్‌ఐ ఆర్.రవీంద్రారెడ్డి చెప్పారు. ఘటనపై విచారణ చేపట్టామని, ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి సభలు

పిట్టలవానిపాలెం: మండలంలోని రెండు గ్రామాలలో మంగళవారం జన్మభూమి మాఊరు ఐదో విడత కార్యక్రమం జరుగుతుందని ఇన్‌చార్జ్ ఎంపీడీవో గణేష్‌బాబు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కోమలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, కోడూరు రామమందిరం వద్ద జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ముగిసిన దీక్షాపరుల చద్ది వితరణ

గుళ్ళపల్లి(చెరుకుపల్లి): గుళ్లపల్లిలోని శ్రీధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అయ్యప్ప, శివ, భవానీ, సాయిబాబా దీక్ష పరులకు 41 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గంగాంబిక సమేత ఆనందీశ్వర స్వామి ఆలయ శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ గత 8 ఏళ్లగా స్వాములకు చద్ది వితరణ చేస్తున్నామన్నారు. మున్ముందు సేవ కార్యక్రమాలను మరెన్ని చేపడతామని చెప్పారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం ఎంతో పుణ్యకార్యమన్నారు. పూజల్లో అయ్యప్ప ఓగిరాల వీరాస్వామి, కాటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వాడవాడలా నూతనోత్సాహం


జనసందోహం నడుమ నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించుకుంటున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్


ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


వేగేశన ఫౌండేషన్‌లో చైర్మన్ వేగేశన నరేంద్రవర్మరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సభ్యులు

బాపట్ల:

రాష్ట్రంలో సంక్షేమ పాలనకు బదులు సంక్షోభ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్షనేత డాక్టరు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని కోరుతున్నారని సూచించారు. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దిక్సూచి అని ఉమ్మారెడ్డి పేర్కొన్నారు. ఉమ్మారెడ్డి వెంకటరమణ, మామిడాల సాంబశివరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా – అన్నం సతీష్‌ప్రభాకర్

రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా సమస్యలను పరిష్కరించడానికి తనదైన శైలిలో కృషిచేస్తానని ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు అన్నదమ్ముల్లా సోదరభావంతో మెలగాలన్నారు. శుభా కాంక్షలు తెలియజేసిన వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్‌తోట మల్లీశ్వరి, పార్టీ నాయకులు తానికొండ దయాబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి, ధర్మేంద్రరెడ్డి, చేజర్ల సతీష్, కోటికలపూడి సురేష్, బొడ్డు సుబ్బారెడ్డి, నక్కా వీరారెడ్డి నాయకులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో రాజీపడేది లేదు – చీరాల గోవర్ధనరెడ్డి

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాజీపడేది లేదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులు చీరాల గోవర్ధనరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆయన నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయాలి – మోదుగుల

బాపట్ల నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదుగుల శ్రీరామిరెడ్డి డిగ్రీ కళాశాల కరస్పాండెం ట్, వైఎస్సార్ సీపీ నాయకులు మోదుగుల బసవపున్నారెడ్డి తెలిపారు. పట్టణంలోని మోదుగుల శ్రీరామిరెడ్డి డిగ్రీ కళాశాలలో సవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహిం చారు. నియోజకవర్గంలోని పార్టీ అభిమానులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత నూతన సంవత్సరం కేక్ కట్‌చేసి, 2018 క్యాలెండర్లను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేగేశన ఫౌండేషన్‌లో..

వేగేశన ఫౌండేషన్‌లో చైర్మన్ వేగేశన నరేంద్రవర్మరాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. నియోజకవర్గంలోని ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

పిట్టలవానిపాలెం మండలంలో..

పిట్టలవానిపాలెం: 2018 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలోని భవనంవారిపాలెం శివారు రెడ్డిపాలెం సెంటర్‌లోని జెడ్పీటీసీ సభ్యుడు చిరసాని నారపరెడ్డి స్వగృహంలో కేక్‌ను కత్తిరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దొంతిరెడ్డి కోటిరెడ్డి ,మండల పార్టీ కన్వీనర్ షేక్‌బాజి ఉన్నా రు.

మాజీ ఎమ్మె ల్యే స్వగృహంలో

పేదల అభ్యున్నతి కోసం టీడీపీ పని చేస్తుందని బాపట్ల మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మరాజు చెప్పారు. మండలంలోని ఖాజీపాలెంలో ని ఆయన స్వగృహంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ గోకరాజు శ్రీధర్ వర్మరాజు,నాయకులు బాపట్ల ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంతెన గంగరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు వలివర్తి వెంకటేశ్వరరాజు, పలు వురు నాయకులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో..

బాపట్ల ఎడ్యుకేషన్‌సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ముప్పలనేని శేషగిరిరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ట్రస్టు ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి ఆయన చేపట్టిన కార్యక్రమాలను పలువురు కొనియాడారు. ముప్పలనేని శ్రీనివాసరావు, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు

కర్లపాలెం: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. పలు ఆలయాలను, గృహాలను, వ్యాపార సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు, యువతులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ గీసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో యువకులు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాడా వెంకటరత్నానికి ఎంపీడీవో శరత్‌బాబు, తహసీల్దార్ ఎన్వీ ప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ నక్కల వెంకటస్వామి, పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆట్ల బ్రహ్మానందరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ నక్కల వెంకటస్వామి,బీజేపీ మండల కన్వీనర్ ఎస్‌కె కరిముల్లా వేరువేరుగా నూతన సంవత్సర కేక్ కట్‌చేసి ఆయా పార్టీల కార్యకర్తలతో సంబరాలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన వేడుకలలో సిబ్బంది ఎస్‌ఐ అశోక్‌బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ అశోక్‌బాబు పెట్రోలింగ్ నిర్వహించారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

పిట్టలవానిపాలెం: నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవ సోదరులు ఆదివారం రాత్రి నుంచే ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా చర్చిల పాస్టర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నూతన సంవత్సరంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని, పూట గడవని నిరుపేదలను ఆదుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజల అభ్యున్నతి కోసమే లోకరక్షకుడు జన్మించాడని తెలిపారు. ఈ ప్రత్యేక ప్రార్థనలలో ఆయా ప్రార్థనా మందిరాల పాస్టర్లు, నిర్వాహకులు, గ్రామపెద్దలు, క్రైస్తవ సోదరి, సోదరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీ నాయకులు, మోదుగుల శ్రీరామరెడ్డి ,మోదుగుల బసవపున్నారెడ్డి


అభిమానులతో శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్‌రెడ్డి


2018కి స్వాగతం పలుకుతూ మహిళలు వేసిన రంగవల్లి


ఎంపీపీ మాడా వెంకటరత్నంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో శరత్‌బాబు

అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు అందజేత


అంగన్‌వాడీ కార్యకర్తలకు కుర్చీలు అందజేసిన సర్పంచి విజయ

కర్లపాలెం: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణుల పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కర్లపాలెం సర్పంచి బొద్దుకూరి విజయ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని మొత్తం 13 అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి రెండు కుర్చీల చొప్పున అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. సర్పంచి విజయ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పులుగు రాంబాబు రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ



కోమలి(పిట్టలవానిపాలెం): మండలంలోని కోమలి గ్రామంలోని ఏసేపు మరియమ్మ పాలసేకరణ కేంద్రం నిర్వాహకులు కంచర్ల పద్మారావు పాల ఉత్పత్తిదారులకు సోమవారం బోనస్ కింద స్టీలు పాల క్యాన్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసేకరణ కేంద్రంలో పాల ఉత్పత్తిదారులకు ప్రతి ఏడాది బోనస్‌ల కింద స్టీలు క్యాన్‌లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మొత్తం 50 మంది ఉత్పత్తిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల గ్రేసు పద్మావతి, పాల ఉత్పత్తిదారులు ఉన్నారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి సభలు

కర్లపాలెం: మండలంలోని నాగరాజుపాలెం గ్రామంలో ఎంపీడీవో శరత్‌బాబు ఆధ్వర్యంలో తుమ్మలపల్లి గ్రామంలో తహసీల్దార్ ఎన్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమాలు జరుగుతాయని ఎంపీడీవో శరత్‌బాబు సోమవారం తెలిపారు.

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

జీజీహెచ్ వైద్యసేవలు

10వ నంబర్ గది – నరముల జబ్బులు
15వ నంబర్ గది – జీర్ణకోశ వ్యాధులు
20వ నంబర్ గది – న్యూరోసర్జరీ
26వ నంబర్ గది – ప్లాస్టిక్ సర్జరీ
24వ నంబర్ గది – రక్తపరీక్షలు
4వ నంబర్ గది – ఎక్సరే పరీక్షలు
12వ నంబర్ గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నంబర్ గది – ఓపీ (ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు రాస్తారు)

డాక్టర్ ఆళ్లగోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ పొదిలప్రసాద్ సూపర్‌స్పెషాలిటి అండ్ ట్రామాసెంటర్(కొత్తబిల్డింగ్) ఫస్ట్ ఫ్లోర్‌లో గుండె ఆపరేషన్లు (బైపాస్‌సర్జరీలు) చేయాల్సిన రోగులకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు చేస్తారు. మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్ పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంXళూరు (లగ్జరీ) సాయంత్రం 6 గంటలకు, సీట్లు 01 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 8.15 గంటలకు, సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (గరుడ) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 29 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 0 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలకు, సీట్లు35 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలకు, సీట్లు 0 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలకు, సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలకు, సీట్లు 35 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 31 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (సూపర్ లగ్జరీ) రాత్రి 10.15 గంటలకు, సీట్లు 33 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు


న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

సాగునీటి సమాచారం



దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు సీతానగరం వద్ద సోమవారం 1,016 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 800, బ్యాంక్ కెనాల్‌కు 50, నిజాంపట్నం కాల్వకు 51 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం సోమవారం 542.20 అడుగుల వద్ద ఉంది. ఇది 192.9420 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,540, ఎడమకాలువకు 7,029, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 89, ఎస్‌ఎల్‌బీసీకి 2,200, లాసెస్ 166 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 18,934 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయంకు 5,077 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం 869.90 అడుగులు వద్ద ఉంది. ఇది 141.3585 టీఎంసీలకు సమానం.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌లో సోమవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.400, గరిష్ట ధర రూ.650, మోడల్ ధర రూ.550 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	09	సొర	8, 12
వంకాయ	18, 24	పొట్ల	18,20
బెండ	22	పెద్ద చిక్కుళ్లు	30, 44
మిర్చి	22, 26	చామ	35
కాకర	26, 37	కంద	25
బీర	28	బీట్‌రూట్	27
క్యాలీఫ్లవర్	15, 20	కీర	17
క్యాబేజి	14	ఫ్రెంచిబీన్స్	40
క్యారెట్	47	క్యాప్సికం	45
దొండ	14, 22	అల్లం	44
బంగాళదుంప	16	మునగ(ఒకటి)	10,15
ఉల్లిపాయలు	42, 44	చిలగడ దుంప	20
గోరుచిక్కుళ్లు	26	పండుమిర్చి	35
దోస	22		

–కొరిటెపాటు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	94, 102, 113
చికెన్ విత్ స్కిన్	182
చికెన్ స్కిన్‌లెస్	192

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.51

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

31.8°/13.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి


ఏసోబు (ఫైల్)

రెంటచింతల: రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి చెందిన సంఘటన రెంటచింతల– రెంటాల గ్రామాల మధ్య ఉన్న పోలేబావి వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. రెంటాల గ్రామానికి చెందిన ఈదా ఏసోబు (54) రెంటచింతలలోని రేగుల మానం కాలనీలో క్రీస్తు బోధనలు చేస్తుండేవారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం రాత్రి 10 గంటలకు సైకిల్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న రెంటాలకు చెందిన పరమేశ్వరరెడ్డి ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఢీకొట్టింది. ప్రమాదంలో పాస్టర్‌కు తీవ్ర గాయాలు కాగా, ఆయన్ను రెంటచింతలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం పిడుగురాళ్ల తీసుకెళుతుండగా మార్గంమధ్యంలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడి మృతి

నాదెండ్ల : ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన గుంటూరు – కర్నూలు రాష్ట్రీయ రహదారి సాతులూరు వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సాతులూరు గ్రామానికి చెందిన బండారు జగన్నాథం (60) వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటాడు. తనకున్న గొర్రెల్లో ఒకటి తప్పిపోవడంతో దాన్ని వెతికేందుకు రహదారి పక్క నుంచి నడిచి వెళుతుండగా, అదే సమయంలో ఇదే గ్రామానికి చెందిన అప్పిశెట్టి సురేశ్ ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన జగన్నాథం కొద్దిసేపటికి మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆయనకు భార్య, ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

ఎంపీపీ భర్తపై టీడీపీ నాయకుల దాడి

వెల్దుర్తి(మాచర్ల): స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు కంచర్ల చంద్రమ్మ భర్త సాంబయ్యపై టీడీపీ నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండలంలోని గంగలకుంటలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. టీడీపీకి చెందిన బత్తుల శ్రీరాములుతో పాటు మరో ఎనిమిది మంది సాంబయ్యపై మూకుమ్మడిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రైవేటు వాహనంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ శ్రీహరి మాట్లాడుతూ రెండు వర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో సాంబయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. సాంబయ్య ఫిర్యాదు మేరకు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దాడులు చేస్తే సహించేది లేదు: ఎమ్మెల్యే పీఆర్కే

సాంబయ్యపై తెలుగుదేశం నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని వైఎస్సార్ సీపీ విప్, ఎమ్మెల్యే పీఆర్కే తీవ్రంగా ఖండించారు.అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలు సహించేది లేదని, ప్రతి కార్యకర్తకు అండగా ఉండి పార్టీ కార్యకర్తల్ని కాపాడుకుంటామన్నారు. దాడికి పాల్పడిన టీడీపీ నాయకుల్ని వెంటనే అరెస్ట్ చేసి ఎంపీపీ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చే శారు.

కాల్వ ఒడ్డున సెల్ఫీ దిగుతూ విద్యార్థి గల్లంతు

మాచర్ల: నాగార్జున సాగర్ కుడి కాలువ ఒడ్డున సెల్ఫీ దిగుతూ ప్రమాదవశాత్తూ బీటెక్ విద్యార్థి గల్లంతైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణంలో నివాసముండే ప్రైవేటు ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ గుంటక వెంకటరెడ్డి కుమారుడు యశ్వంత్‌రెడ్డి (20) మిత్రులతో కలిసి జమ్మలమడక వెళ్లే రహదారిలోని నాగార్జున సాగర్ కుడి కాలువకు ఈతకు వెళ్లాడు. ఈ సందర్భంగా సెల్ఫీ తీసుకుంటూ కాలు జారి ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కాలువలో పడి గల్లంతయ్యాడు. విషయాన్ని అతని స్నేహితులు తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు రోదిస్తూ ప్రమాద స్థలికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని యశ్వంత్‌రెడ్డి ఆచూకీ కోసం జాలర్లతో గాలింపు చర్యలు చేపట్టారు. వెంకటరెడ్డికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. అల్లారుముద్దుగా పెంచుకొని బీటెక్ చదివిస్తున్న కుమారుడు కాలువలో గల్లంతు కావటంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr.& Ist Floor, Sri Narayana Bhawan
Sai Baba Street, Dabagardens, Visakhapatnam- 530020
O.A. No.630/2017

Between : **Canara Bank** Guntur Branch, Chandramouli Nagar, Mayuri Homes, Ring Road, Guntur Represented by its Senior Manager ....**Applicant**
And:1)M/s.Sri Venkatadri Traders, Rep by Smt.P.Sambrajyam & 3 others ...**Defendants**

SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION.

To **M/s.Sri Venkatadri Traders,** Rep by Smt. P.Sambrajyam, Door No.19-10-9, Mahalakshmi Puram, Etukuru Road, **Guntur.**

1.**Whereas**, the Applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs.You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30** a.m or at such time immediately thereafter according to the convenience of Tribunal on **24-01-2018** to answer the claim.

2) Acopy of the application is enclosed herewith.The copies of the annexures are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.

3) If you intend to file any documents, you may file the same with a list along with the written statement.

4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a **Pleader/Advocate** duly instructed.

5)Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of thisTribunal on this 5th Tuesday of **December, 2017.**

Sd/-Signature of the Officer,
Authorised to issue Summons

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr.& Ist Floor, Sri Narayana Bhawan
Sai Baba Street, Dabagardens, Visakhapatnam- 530020
O.A. No.631/2017

Between : **Canara Bank** Guntur Branch, Chandramouli Nagar, Mayuri Homes, Ring Road, Guntur Represented by its Senior Manager .....**Applicant**
And:1)M/s.Lakshmi Narayana Cotton Traders& 3 others ......**Defendants**

SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION.

To **Veladi Malkondiah** S/o. Muneiah, Flat No.105, Rose Block, Brundavan Enclave, D.S.Nagar, Etukuru Road, **Guntur.**

1.**Whereas**, the Applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs.You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30** a.m or at such time immediately thereafter according to the convenience of Tribunal on **24-01-2018** to answer the claim.

2) Acopy of the application is enclosed herewith.The copies of the annexures are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.

3) If you intend to file any documents, you may file the same with a list along with the written statement.

4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a **Pleader/Advocate** duly instructed.

5)Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of thisTribunal on this 5th Tuesday of **December, 2017.**

Sd/-Signature of the Officer,
Authorised to issue Summons

देना बैंक దేనా బ్యాంక్ దేనా బ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

గుంటూరు శాఖ
వెంకటేశ్వర కాంప్లెక్స్, పట్నం బజార్, గుంటూరు.
ఫోన్స్:0863-2223125, 2212228

స్వాధీనతా ప్రకటన (స్థిర మరియు చరాస్తులపై) **APPENDIX IV** [రూలు 8(1)]

ఇందుమూలముగా **దేనా బ్యాంక్, గుంటూరు శాఖ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (చట్టం 2002 (54 యొక్క 2002) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9 వ నిబంధనతో చదివే సెక్షన్ 13(12)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో తెలిపిన బకాయి చెల్లించమని ఋణగ్రహీతలు / హామీదారులను కోరుతూ **దిగువ తెలిపిన** డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తులను దిగువ తెలిపిన తేదీలలో **స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతలు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదనియు ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **దేనా బ్యాంక్, గుంటూరు శాఖ** యొక్క ఛార్జీకి అనగా దిగువ బకాయిలు మొత్తం వడ్డీ + ఖర్చులకు లోబడి వుంటాయని ముఖ్యముగా ఋణగ్రహీతలు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత : మెస్సర్స్ సాంబశివ కాటన్ సిండికేట్, **యజమానురాలు : శ్రీమతి జల్లెడ విజయ శాంతి, 449/సి,** కేరాఫ్ శ్రీ నాగ హేమంత్ మిల్స్, కొర్నెపాడు శివారు, ఫుల్లడిగుంట, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు - 522017, ఆంధ్రప్రదేశ్. **యజమానురాలు : శ్రీమతి జల్లెడ విజయ శాంతి, భర్త : సాంబశివరావు,** డి.నెం.20-12-20, గుంట ఫ్యాక్టరీ వీధి, సంగడిగుంట, గుంటూరు - 522003, ఆంధ్రప్రదేశ్, సెల్ : 8885011122, **హామీదారు : శ్రీ జల్లెడ సాంబశివరావు, తండ్రి : జె. నాగేశ్వరరావు,** డి.నెం.20-12-20, గుంట ఫ్యాక్టరీ వీధి, సంగడిగుంట, గుంటూరు - 522003, ఆంధ్రప్రదేశ్, సెల్ : 9399999945.
బకాయి : రూ.76,07,343.11 పై॥ (అక్షరముల డెబ్బై ఆరు లక్షల ఏడు వేల మూడు వందల నలభైమూడు రూపాయలు మరియు పదకొండు పైసలు మాత్రము)
డిమాండు నోటీసు తేది : ది.31-05-2017, స్వాధీనత తేది : 30-12-2017
స్థిరాస్తి వివరములు : 1) ఎ) జల్లెడ విజయ శాంతి, భర్త : జల్లెడ సాంబశివరావుకు చెందిన ఆస్తి- గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంగడిగుంట ఫ్యాక్టరీస్ ఏరియా వద్ద గల టి.యస్.నెం.64, రెవెన్యూ వార్డునెం.23, బ్లాక్ నెం.2, పాత వార్డు నెం.14, క్రొత్త వార్డు నెం.16, పాత అసెస్‌మెంట్ నెం.19755, క్రొత్త అసెస్‌మెంట్ నెం.28730/డిఎస్/2, డి.నెం.20-12-20 నందు 21 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం మరియు అందులోని టైల్డ్ హౌస్ ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 2వ ఐటమ్ ఉమ్మడి నడవ స్థలం - 7అ.; **దక్షిణం :** జల్లెడ సుబ్బారావు యొక్క ఆస్తి భాగము - 27అ.; **పడమర :** కాళంగి సుబ్రమణ్యం యొక్క స్థలం మొ॥ - 7అ.; **ఉత్తరం :** మేకపోతుల సీతారామమ్మ యొక్క ఆస్తి - 27అ.
బి) 41.3 చ॥గ॥ల విస్తీర్ణములో 1/5వ వంతు అవిభాజిత భాగము యొక్క ఉమ్మడి నడవ మరియు దీనికి హద్దులు : తూర్పు : జల్లెడ స్వామి యొక్క ఆస్తి మొ॥ - 40.9 అ.; **దక్షిణం :** ఉమ్మడి నడవ - 9అ.; **పడమర :** జల్లెడ సుబ్బారావు యొక్క ఆస్తి, నాగేశ్వరరావు, జమ్ముగాని అన్నపూర్ణ, మేకపోతుల సీతారామమ్మ నుండి కొంత విస్తీర్ణము మరియు ఉమ్మడి దొడ్డి నుండి కొంత విస్తీర్ణము ఆస్తి - 42అ.; **ఉత్తరం :** రేకపల్లి భాస్కరరావు యొక్క ఆస్తి - 9అ. **సి) 23.23 చ॥గ॥ల విస్తీర్ణములో 1/5వ వంతు అవిభాజిత భాగము యొక్క ఉమ్మడి దొడ్డి స్థలం మరియు దీనికి హద్దులు : తూర్పు :** 2వ ఐటమ్ ఉమ్మడి నడవ స్థలం మరియు బావి - 6అ.; **దక్షిణం :** మేకపోతుల సీతారామమ్మ యొక్క ఆస్తి -27అ.; **పడమర :** కాళంగి సుబ్రమణ్యం యొక్క స్థలం - 9అ.; **ఉత్తరం** రేకపల్లి భాస్కరరావు యొక్క గోడ - 27అ. **"రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ వివరాలు"** దస్తావేజు నెం.2117/2009 తేది.06-04-2009 ఎస్ఆర్ఓ, గుంటూరు.
2) జల్లెడ సాంబశివరావు, తండ్రి : నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి - గుంటూరు సిటీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు దగ్గర, పొన్నూరు రోడ్డు వద్దగల ప్లాట్ నెం.57, 58, డి.నెం.1212 నందు 432 చ॥గ॥ల (మొత్తం య॥ 11.81 సెంట్లు విస్తీర్ణము) విస్తీర్ణములోని ఖాళీస్థలము ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.24 & 25 - 60అ.; **దక్షిణం :** ప్లాట్ నెం.56 - 65అ.; **పడమర :** 30అ. వెడల్పు గల రోడ్డు - 60అ.; **ఉత్తరం :** ప్లాట్ నెం.59 - 65అ. **"రిజిష్టర్డు సేల్ డీడ్ వివరాలు"** దస్తావేజు **నెం.1668/2014 తేది.26-02-2014 ఎస్ఆర్ఓ, గుంటూరు.**
3) జల్లెడ సాంబశివరావు, తండ్రి : నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి - గుంటూరు సిటీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంగడిగుంట వద్దగల డి.నెం.1149 నందు ఉత్తరం వైపున గల 224 చ॥గ॥ల (మొత్తం 448 చ॥గ॥ల విస్తీర్ణము) విస్తీర్ణము గల ఖాళీస్థలము ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** మంత్రి రామసుబ్బయ్య యొక్క భూమి - 56అ.; **దక్షిణం :** దొర్నాల వెంకటేశ్వర రెడ్డి యొక్క మిగిలిన స్థలం - 36అ.; **పడమర :** రోడ్డు - 56అ.; **ఉత్తరం :** మారెడ్డి వెంకట లక్ష్మి యొక్క స్థలం - 36అ. **"రిజిష్టర్డు సేల్ డీడ్ వివరాలు"** దస్తావేజు **నెం.10913/2013 తేది.04-12-2013 ఎస్ఆర్ఓ, గుంటూరు.**

ఋణగ్రహీత : మెస్సర్స్ **శ్రీ వెంకట సాయి కాటన్ ట్రేడర్స్, యజమాని : శ్రీ కంచర్ల రవికుమార్, తండ్రి : కృష్ణమూర్తి,** డి.నెం.4/24/54, 6వ లైను, ముత్యాలరెడ్డి నగర్, గుంటూరు - 522034, ఆంధ్రప్రదేశ్. సెల్ : 9441453778. **యజమాని : శ్రీ కంచర్ల రవికుమార్, తండ్రి : కృష్ణమూర్తి,** డి.నెం.11-883/2, 5వ లైను, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 522034, ఆంధ్రప్రదేశ్, సెల్ : 9441453778, **హామీదారు : శ్రీ కంచర్ల కృష్ణమూర్తి,** డి.నెం.11-883/2, 5వ లైను, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 522034, ఆంధ్రప్రదేశ్.
బకాయి : రూ.1,04,22,700.37 పై॥ (అక్షరముల ఒక కోటి నాలుగు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు మాత్రము)
డిమాండు నోటీసు తేది : ది.04-09-2017, స్వాధీనత తేది : 28-12-2017
స్థిరాస్తి వివరములు : 1) ఐటమ్ నెం.1 : కంచర్ల రవి కుమార్‌కు చెందిన ఆస్తి - గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, 5వ లైను ద్వారకా నగర్, కొరిటెపాడు గ్రామ డి.నెం.153, డోర్ నెం.11-8 లోని మొత్తం య॥8.72 సెంట్ల విస్తీర్ణములో దక్షిణం వైపున గల 150 చ॥గ॥లు లేదా 125.42 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్.సి.సి. రూఫ్ ఇంటి ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 25అ. వెడల్పు గల రోడ్డు - 30అ.; **దక్షిణం :** 30అ. వెడల్పు గల రోడ్డు - 45అ.; **పడమర :** వేపళ్ళ కోటేశ్వరరావు యొక్క ఆస్తి- 30అ.; **ఉత్తరం :** పాపినేని రామమోహనరావు యొక్క ఆస్తి, - 45అ.
ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, 5వ లైను ద్వారకా నగర్, కొరిటెపాడు గ్రామ డి.నెం.153 నందు మొత్తం య॥ 8.72 సెంట్ల విస్తీర్ణములో మొత్తం 150 చ॥గ॥ల విస్తీర్ణములో 15 చ॥గ॥లు లేదా 12.54 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీ స్థలము ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 25అ. వెడల్పు గల రోడ్డు - 3అ.; **దక్షిణం :** పైన తెలిపిన ఐటమ్ నెం.1 యొక్క ఆస్తి,- 45అ., **పడమర :** వేపళ్ళ కోటేశ్వరరావు యొక్క ఆస్తి - 3అ.; **ఉత్తరం :** గరికపాటి సుబ్బారావు యొక్క ఆస్తి- 45అ. **"రిజిష్టర్డు వివరాలు"** రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ దస్తావేజు **నెం.2571/2009 తేది.13-11-2009 ఎస్ఆర్ఓ, కొరిటెపాడు.**
2) కంచర్ల కృష్ణమూర్తికి చెందిన ఆస్తి - గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు టౌన్ పరిధిలోని సర్వే కానటువంటి కొరిటెపాడు గ్రామ డి.నెం.159, అసెస్‌మెంట్ నెం.7743, డోర్ నెం.6-1-150 నందు మొత్తం య॥19.88 సెంట్ల విస్తీర్ణములో 300 చ॥గ॥లు లేదా 250.84 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఇంటి స్థలము ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 15అ. వెడల్పు గల రోడ్డు; **దక్షిణం :** చాగంటి నారాయణ యొక్క ఆస్తి; **పడమర :** కంచర్ల కృష్ణమూర్తి యొక్క ఆస్తి; **ఉత్తరం :** చిగురుపాటి వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి. **"రిజిష్టర్డు వివరాలు"** రిజిష్టర్డు సేల్ డీడ్ దస్తావేజు **నెం.4044/1984 తేది.18-04-1984 ఎస్ఆర్ఓ, గుంటూరు.**
3) కంచర్ల కృష్ణమూర్తికి చెందిన ఆస్తి - గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతి పరిధిలోని కొరిటెపాడు గ్రామములో ప్లాట్ నెం.57, డి.నెం.149 నందు మొత్తం య॥19.16 సెంట్ల విస్తీర్ణములో 313 చ॥గ॥లు లేదా 261.69 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలము ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** చాగంటి రామానుజమ్మ యొక్క ఆస్తి - 62అ.; **దక్షిణం :** వాగు పోరంబోకు - 46.అ; **పడమర :** పినపాల హరనాథ్‌కు అమ్మిన ప్లాట్ నెం.53లోని ఆస్తి; **ఉత్తరం :** 30.అ వెడల్పు రోడ్డు - 41అ. **"రిజిష్టర్డు వివరాలు"** రిజిష్టర్డు సేల్ డీడ్ దస్తావేజు **నెం.9044/1997 తేది.19-02-1997 ఎస్ఆర్ఓ, గుంటూరు.**

ఋణగ్రహీత : మెస్సర్స్ నరసింహా స్వామి ట్రేడర్స్, **యజమాని : వేమూరి లక్ష్మయ్య,** 63, కేరాఫ్ విజయ కార్తికేయ జిన్నింగ్ మిల్, మహాలక్ష్మీపురం, జగదాంబ రోడ్డు, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003. ఆంధ్రప్రదేశ్. **యజమాని : శ్రీ వేమూరి లక్ష్మయ్య, తండ్రి :** చిన మాలకొండయ్య, 15-42, కమ్మవారిపల్లి, పెదచలోపల్లి, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ - 523117. సెల్ : 9059959806, డి.నెం.20-18-157-1, 11వ లైను, డి.యస్. నగర్, గుంటూరు - 522003. **హామీదారులు : 1) శ్రీమతి కరణం అరుణ, భర్త : వెంకటేశ్వర్లు,** 8-2, మిట్టమీదపల్లి, పీసీ పల్లి మండలం, ప్రకాశం, ఒంగోలు, ప్రకాశం - 523001. ఆంధ్రప్రదేశ్. సెల్ : 9000256990, డి.నెం.20-18-137/బి, సంగడిగుంట, గుంటూరు. **2) శ్రీ కొంపల్లి శ్రీనివాసరావు, తండ్రి :** కొంపల్లి కృష్ణయ్య, 20-18-254/ఎ, డి.యస్. నగర్, సంగడిగుంట, గుంటూరు - 522003. ఆంధ్రప్రదేశ్.
బకాయి : రూ.26,91,100.28 పై॥ (అక్షరముల ఇరవై ఆరు లక్షల తొంభై ఒక్క వేల వంద రూపాయలు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రము)
డిమాండు నోటీసు తేది : ది.31-05-2017, స్వాధీనత తేది : 28-12-2017
స్థిరాస్తి వివరములు : 1) వేమూరి లక్ష్మయ్య, తండ్రి : చిన మాలకొండయ్యకు చెందిన ఆస్తి - గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని గ్రామ పంచాయతీ ఏరియా, పెదకాకాని గ్రామ డి.నెంలు.964, 965 నందు ఉత్తరం వైపున గల 194 ½ చ॥గ॥ల (మొత్తం 389 చ॥గ॥ల విస్తీర్ణము) విస్తీర్ణములోని స్థలము ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 33అ. వెడల్పు గల రోడ్డు - 24అ.; **దక్షిణం :** ఏనుగంటి శ్రీనివాసరావు యొక్క స్థలం - 73అ.; **పడమర :** ప్లాట్ నెం.397 - 24అ.; **ఉత్తరం :** ప్లాట్ నెం.401 - 73అ. **"రిజిష్టర్డు వివరాలు"** రిజిష్టర్డు సేల్ డీడ్ దస్తావేజు **నెం.10262/2014 తేది.28-07-2014 ఎస్ఆర్ఓ, గుంటూరు.**
2) కరణం అరుణ, భర్త : వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్తి - గుంటూరు సిటీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రాపుర అగ్రహారం, రామచంద్రాపుర అగ్రహారం గ్రామ డి.నెం.45, పట్టా నెం.1053, బ్లాక్ నెం.9, ప్లాట్ నెం.107, రీ సర్వే డి.నెం.45/1 నందు దక్షిణము మరియు ఉత్తరము మధ్యలోని 100 చ॥గ॥లు (మొత్తం 400 చ॥గ॥ల విస్తీర్ణము) విస్తీర్ణము ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 30అ. వెడల్పు గల రోడ్డు - 18అ.; **దక్షిణం :** రావి వెంకట రత్నమ్మ యొక్క స్థలం - 50అ.; **పడమర :** ప్లాట్ నెం.82 - 18అ.; **ఉత్తరం :** పాలడుగు నాగరత్నం యొక్క స్థలం - 50అ. **"రిజిష్టర్డు వివరాలు"** రిజిష్టర్డు సేల్ డీడ్ దస్తావేజు **నెం.370/1938 తేది.30-01-1938 ఎస్ఆర్ఓ, గుంటూరు.**

తేది : 01-01-2018, స్థలం : గుంటూరు సం/- అధీకృత అధికారి, చీఫ్ మేనేజర్, దేనా బ్యాంక్, గుంటూరు శాఖ.

వల పండితేనే కడుపు నిండేది.. నదీమ తల్లిని నమ్ముకుని వందలాది కుటుంబాలు ఉన్నాయి. వారి నివాసం గట్టు, పుట్టలే.. అయినా పాలకులకు కనికరం లేదు.. ఉపాధి లేకుండా చేసి ఇక్కడ నుంచి తరిమేందుకు కుట్ర చేస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజీ పరిధిలో మత్స్యకారులు విలవిలలాడుతున్నారు.



మత్స్యకారులను వదిలేశారు

- మత్స్యకారుల ఉపాధికి గండి
- నెలలు గడుస్తున్నా అందని ప్యాకేజీ
- చేప పిల్లలు వదలని వైనం
- ప్రకాశం బ్యారేజీ పరిధి నుంచి మత్స్యకారులను పంపించే కుట్ర

తాడేపల్లిరూరల్(మంగళగిరి): ప్రకాశం బ్యారేజీ ఆయుకట్టు కింద జీవనం గడుపుతున్న మత్స్యకారులకు కష్టమొచ్చింది. అభివృద్ధి పేరుతో ఇక్కడ నుంచి తరలించేందుకు కుట్ర చేస్తున్నారు. మత్స్యకారులు ఎదురు నిలబడుతూనే ఉన్నారు.

ఎమ్మెల్యే సాయంతో...

పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ కింద 800 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గత సంవత్సరం కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం కింద వీరిని ఇక్కడ నుంచి తరలించేందుకు ప్రయత్నించగా 118 రోజులు ఆందోళన నిర్వహించారు. మత్స్యకారులందరూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని కోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం దిగివచ్చింది. మత్స్యకారులకు కృష్ణాతీరం వెంబడి 89 సెంట్లు స్థలం కేటాయించింది.

మంత్రి హామీ నీటిమూటలే..

స్థలం ప్రారంభానికి వచ్చిన మంత్రి కొల్లు రవీంద్ర మత్స్యకారులు హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని, వారందరి పనిదినాలు నష్టపోయినందుకు పరిహారం అందజేసి పడవలను కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. సొసైటీకి కేటాయించిన స్థలంలో పక్కా భవనం నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంత వరకు పట్టించుకోలేదు.

చేప పిల్లలు లేవు..

ప్రతి సంవత్సరం వేట నిషేధం కాలంలో కృష్ణానది ఎగువ ప్రాంతంలో కోటి యాభై లక్షల చేప పిల్లలను, దిగువ ప్రాంతంలో మరో కోటి చేప పిల్లలు వదిలేవారు. కానీ ఇప్పుడు ఆ కాలం గడిచినా చేప పిల్లలు వదలకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

బోటు యజమానుల ఒత్తిడి..

కృష్ణానదిలో చేపపిల్లలు వదిలితే వలలు వేసే సమయంలో టూరిస్టులకు ఇబ్బందిగా ఉంటుందని పలు ప్రైవేటు సంస్థలకు చెందిన బోటు యజమానులు



న్యాయం చేయాలంటూ ర్యాలీ నిర్వహిస్తున్న మత్స్యకారులు (ఫైల్)

మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. చేపలు వదలనీయకుండా మంత్రులు, ఎమ్మెల్యేలతో ఒత్తిడి చేయించారని సమాచారం. అందు వలన ప్రకాశం బ్యారేజీ వద్ద చేప పిల్లలను వదలటం లేదని మత్స్యకారులు చెబుతున్నారు. ప్రస్తుతం కృష్ణానది ఎగువ ప్రాంతం పులిచింతల, సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో చేప పిల్లలను వదిలారు. కానీ ఇక్కడ ఎందుకు వదలడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

పక్కదారి పడుతున్న పథకాలు..

మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వ పథకాలు అమలు చేయాల్సి ఉండగా ఆ నిధులను పక్కదారి మళ్లిస్తున్నారు. ప్రకాశం బ్యారేజి పరిధిలో పులిచింతల నుంచి కృష్ణానది తీరంలో 50 గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం కింద నగదు విడుదల చేసినా వాటిని మత్స్యకారులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను పక్కదారి పట్టించింది. రిలీఫ్ కమ్ సేవింగ్స్ పథకం కింద నెలకు రూ.100 చొప్పున తొమ్మిది నెలలపాటు మత్స్యకారులు చెల్లిస్తే, వాటికి కేంద్ర ప్రభుత్వం రూ.900, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.900 కలపి మొత్తం రూ.2700 చెల్లించాల్సి ఉంటుంది. ఆ పథకం కూడా అమలు కావడం లేదు. మత్స్యకారులకు రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆవేదన చెందుతున్నారు.

పథకాలు అందడం లేదు

మత్స్యకారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందటం లేదు. గుంటూరు జిల్లా కృష్ణా తీరం వెంబడి పది వేల కుటుంబాలు ఉన్నాయి. కనీస సౌకర్యాలు, ఇళ్లు లేవు. ఎలాగో కరకట్ట వెంబడి, కాలువ గట్ల వెంబడి నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం అభివృద్ధి అంటూ భవానీ ఐలాండ్ కూడా తొలగిస్తున్నారు. మత్స్యకారులు నది ఒడ్డున కాకుండా పట్టణాల్లో ఉంటారేమో ప్రభుత్వం చెప్పాలి. రాజధాని ముఖ ద్వారం రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన మత్స్యకార బాధితులకు ప్రభుత్వం ఇళ్లు కట్టించాలి

–నడకుదిటి శివయ్య, జిల్లా ప్రెసిడెంట్

మత్స్యకారులను అడ్డుకుంటున్నారు



రాజధాని ముఖ ద్వారమైన ప్రకాశం బ్యారేజీ ఎగువ ప్రాంతంలో వేటను అడ్డుపడుతున్నారు. ఉద్యమం చేపడితే తప్ప మత్స్యకారులకు పడవల రేవు ఏర్పాటు చేయలేదు. చేప పిల్లలు వదలకపోతే మా జీవనోపాధికి గండి పడుతుంది. చావయినా రేవయినా ప్రతి ఒక్క మత్స్యకారులు కృష్ణానది వద్దనే బతుకుతాం. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే చేప పిల్లలను వదలకపోతే రాజధాని రోడ్లు దిగ్బంధం చేస్తాం.

– సైకం వెంకటనారాయణ, పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షుడు

నాటకానికి పూర్వవైభవం రావాలి

విశ్రాంత నాటకరంగ ఆచార్యుడు నాగభూషణ శర్మ

విజయవాడకల్చరల్: నాటక రంగానికి పూర్వవైభవం తీసుకురావాలని విశ్రాంత నాటక రంగ ఆచార్యుడు మెదలి నాగభూషణ శర్మ ఆకాంక్షించారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలోని కళావేదికపై నిర్వహించనున్న నాటకోత్సవాలను సోమవారం ప్రారంభించారు. మహతి క్రియేషన్స్, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సమితి సంయుక్తంగా ఏర్పాటు చేసిన నాటిక ప్రదర్శన మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఆయన మాట్లాడుతూ నాటకం తెలుగువారి జీవితంలో భాగమని చెప్పారు. మహతి క్రియేషన్స్ అధ్యక్షుడు, సినీ నటుడు సుబ్బరాయ శర్మ, నాటక సినీ రంగ ప్రముఖుడు డీఎస్ దీక్షిత్, ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు పాండురంగ, విశ్రాంత అధికారి మాడుగుల రామకృష్ణ ప్రసంగించారు. నటుడు, దర్శకుడు చింతాకబీర్‌దాసును ఆత్మీయంగా సత్కరించారు.

ఆలోచింపజేసిన 'బంధాల బరువెంత'..

ప్రస్తుతం సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులు, మానవ విలువల పతనం ఇతివృత్తం ప్రదర్శించిన



చింతా కబీర్ దాస్ సత్కరిస్తున్న నాగభూషణశర్మ తదితరులు

'బంధాల బరువెంత' నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. మానవ సంబంధాల ఉనికిని ప్రశ్నిస్తూ జాస్తి రమాదేవి మూల కథ అందించగా చెలికాని వెంకట్రావు నాటకీకరణ చేసిన నాటకం 'బంధాల బరువెంత' ప్రదర్శించారు. సమాజంలో మానవ సంబంధాలను డబ్బు శాసిస్తోందన్న సందేశంతో నాటకం సాగింది. రెండో నాటికగా లలిత కళావాహిని న్యూఢిల్లీ వారి 'సారీ రాంగ్ నంబర్' ప్రదర్శించారు. నాటకంలో అందరూ మహిళలే నటించటం



బంధాల బరువెంత నాటకంలోని దృశ్యం

విశేషం. మూఢ నమ్మకాలను బాబాలు, జ్యోతిష్యులు ఎలా ప్రజలను వంచిస్తున్నారో, దానివల్ల ప్రజలు ఎలా బాధలు పడుతున్నారో అన్న సందేశంతో నాటకం సాగింది. రచన ఎస్‌పి రావు, దర్శకత్వం కుసుమ వహించారు.

నేటి నాటికలు..

సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతాయి (బాలల నాటిక) భళా డింగరీ, గుర్తుతెలియని శవం, పచ్చచంద్రుడు నాటికలు ప్రదర్శించనున్నారు.

అప్పాజోష్యుల సత్యనారాయణకు సత్కారం



ఆచార్య అప్పాజోష్యుల సత్యనారాయణను సత్కరించిన డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, పక్కన జొన్నవిత్తుల

పాతగుంటూరు: గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్ నిర్వహించిన రజతోత్సవ కార్యక్రమంలో సంస్కృతి సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ సహకారంతో సోమవారం అనవరత సాహితీ సమర్చకుడు ఆచార్య అప్పాజోష్యుల సత్యనారాయణకు ఆత్మీయ అభినందన సత్కారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ వచ్చి ఆయన్ను సన్మానించారు. సన్మాన సభలో సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, డాక్టర్ కందాడం రామానుజాచారి, డాక్టర్ కత్యాయని విద్మహే, సినీ నటుడు కోటా శంకరరావు పాల్గొన్నారు. కార్యక్రమానికి గుంటూరు కళాపరిషత్ కార్యదర్శి బండ్లపూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

త్యాగరాజ కృతులు తెలుగు భాషా వీచికలు

స్వామి ఆరాధన ఉత్సవాలు ప్రారంభం



నేతి విశ్వేశ్వరావు

విజయవాడ కల్చరల్: త్యాగరాజ కృతులు తెలుగు భాషా వీచికలని త్యాగరాజ సాంస్కృతిక సంఘం(గుంటూరు) కార్యదర్శి నేతి విశ్వేశ్వరావు పేర్కొన్నారు. సంగీత సన్మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు సోమవారం ప్రారంభించారు. దుర్గాపురంలోని సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వేశ్వరావు మాట్లాడుతూ త్యాగరాజ కృతులు తెలుగు సంస్కృత భాషలో రచించారని చెప్పారు. తెలుగు వాడైన త్యాగరాజు తమిళనాడులో స్థిరపడ్డారని తమిళులు ఆయనను తన వాడిగా చేసుకున్నారని వివరించారు. సన్మండలి అధ్యక్షుడు పెమ్మరాజు సూర్యారావు మాట్లాడుతూ దేశంలో తమిళనాడు తరువాత విజయవాడలోనే సంగీత సభలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో సంగీత విద్వాంసురాలు కామరాజు అన్నపూర్ణ, సంస్కృత అధ్యాపకుడు ధూళిపాల రామకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో సన్మండలి కార్యదర్శి మోదుమూడి సుధాకర్, అంజాసుధాకర్, సంస్థ సభ్యులు జీ రమాసత్యనారాయణ పాల్గొన్నారు.

లూనాపై ఎమ్మెల్యేల సవారీ



లూనాపై నగరంలో తిరుగుతున్న ఎమ్మెల్యేలు ఆర్కే, ముస్తఫా

పట్నంబజారు(గుంటూరు): ఎమ్మెల్యే అంటే.. నాలుగు కార్లు.. చుట్టురా.. జనం అట్టహాసం... నిత్యం మనకు కనపడేది.. కానీ వారిద్దరూ మాత్రం అందుకు భిన్నం.. ప్రతిక్షణం సామాన్య జీవితాన్నే కోరుకుంటారు.. నలుగురితో కలసి సరదాగా ఉంటారు.. ప్రజలతో మమేకం అవ్వాలన్నదే వారి ఉద్దేశం. వారు ఏవరో కాదు.. తూర్పు నియోకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే).. సోమవారం గుంటూరులోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ తూర్పు నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఆర్కే వచ్చారు. లూనాపై వచ్చిన ఆర్కే, ముస్తఫాను ఎక్కించుకుని నగరంలో చక్కర్లు కొట్టారు. సరదాగా ఒక టీ స్టాల్ వద్ద నిలబడి ఇరువురూ అందరితో కలిసి టీ తాగారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 3 గంటలకు 'తెలుగు భాష–వికాసం' అంశంపై సదస్సు సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు సీవీ సాహిత్య సమీక్ష కార్యక్రమం సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 8 గంటలకు 'ఉపాధి అవకాశాలు' అంశంపై పుస్తకాల ఆవిష్కరణ జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు అబ్దుల్ కలామ్ ప్రతిభావేదికపై కవితా పఠన పోటీ (ఎల్‌కేజీ నుంచి ఆరో తరగతి వరకు) జరుగుతుంది.

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూసిన పుస్తక మహోత్సవం మన ముగింటకు వచ్చి వాలింది. అద్భుతమైన అవకాశం.. అపారమైన విజ్ఞానం. 11 రోజుల పాటు విజయవాడలోని స్వరాజ్యమైదానంలో జరిగే ఈ మహోత్సవాన్ని ఏటా లక్షలాది మంది పాఠకులు, సాహితీ అభిమానులు, పుస్తకప్రియులు సందర్శిస్తారు. ఎన్నిసార్లొచ్చినా అందరికీ ఒకటే సందేహం. వందల సంఖ్యలో స్టాళ్లు. ఏ పుస్తకం ఎక్కడ కొనాలి? పుస్తకం ధర ఎక్కడ తక్కువకు దొరుకుతుంది? అవే అంశాలతో మరో సంస్థ పుస్తకమేదైనా ఉందా? అన్ని స్టాళ్లు వెతికే ఓపిక లేనివారు దొరికినదానితో సరిపెట్టుకుంటున్నారు. అలాకాకుండా 11 రోజుల పాటు జరిగే పుస్తక మహోత్సవానికి ముందే సంసిద్ధమైతే మీరు నచ్చిన పుస్తకం మీ చేతిలో ఉంటుంది. ఇందుకు చక్కటి ప్రణాళిక తప్పనిసరి. అదెలా అంటే.. - వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

పుస్తకమ్







స్టాళ్లలోని పుస్తకాలను ఆసక్తిగా చూస్తున్న చిన్నారులు, మహిళలు, యువతులు

ఈ జాగ్రత్తలు మేలు

- పుస్తక మహోత్సవంలోని అన్ని స్టాళ్లలోకి వెళ్లి బయటకు రావాలంటే కనీసం గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతుంది. పుస్తకాలను పరిశీలిస్తూ ముందుకు సాగాలంటే మరో గంటన్నర అదనంగా పడుతుంది.
- కాబట్టి కుటుంబంలోని భార్యాభర్తలు, పిల్లలు అందరూ మంచి పుస్తకాలు కొనాలంటే కనీసం రెండుసార్లు పుస్తక మహోత్సవానికి వస్తే బాగుంటుంది.
- ఏయే పుస్తకాలు కొనాలో ముందు ఒక కాగితంపై రాసుకోవాలి.
- మొదటిసారి వచ్చినపుడు తాము కొనాలని నిర్ణయించుకున్న పుస్తకాలు ఏ స్టాల్‌లో ఉన్నది, వాటి ధర, ఆ స్టాల్ ఇస్తున్న రాయితీ వివరాలను రాసుకుంటే మంచిది.
- కొనాలని నిర్ణయించుకున్న పుస్తకం నూతన వెర్షన్ మరో స్టాల్‌లో కనిపించవచ్చు లేదా అదే పుస్తకాన్ని మరో రచయిత మరో కోణంలో అందుబాటులోకి తీసుకొచ్చి ఉండొచ్చు. ఆయా అంశాలను కూడా నమోదు చేసుకుని ఉంచుకోవాలి.
- మొదటిసారి కొనకుండా అన్ని స్టాల్స్ తిరుగుతూ, తమకు కావాల్సిన పుస్తకాలను ఎంపిక చేసుకుని, వాటి గురించి తెలుసుకుని బయటకు వచ్చినప్పుడు ఏ స్టాల్‌లో అవసరమైన పుస్తకం కొనాలో ఒక నిర్ణయానికి వస్తారు.
- రెండోసారి పుస్తక మహోత్సవానికి వచ్చినప్పుడు తాము ఎంచుకున్న స్టాల్‌లో ఆ పుస్తకం కొంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది.
- కొన్ని స్టాల్స్‌లో ప్రత్యేక రాయితీతో కొన్ని పుస్తకాలను విక్రయిస్తారు. వాటిని గమనించి కొంటే బాగుంటుంది.
- కొన్ని స్టాల్స్‌లో స్వైపింగ్ యంత్రాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. అవసరమైన వారు వాటి ద్వారా నగదు చెల్లించవచ్చు.
- చిన్నపిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే భారీసంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. చిన్నారులు తప్పిపోతే మళ్లీ వారిని గుర్తించి పట్టుకోవటం కష్టమవుతుంది.
- ప్రతి ఒక్కరూ తమ చిన్నారులను పుస్తక మహోత్సవానికి తీసుకొచ్చి చూపించాలి. తద్వారా మంచి అభిరుచిని పెంచిన వారవుతారు. అంతేకాకుండా భవిష్యత్‌లో కూడా మీ పిల్లలు పుస్తకాల పట్ల ఆకర్షితులవుతారు. ఈ అంశాలన్నింటినీ ఆచరిస్తే పుస్తక మహోత్సవంలో ఏమాత్రం సందిగ్ధం లేకుండా మంచి పుస్తకాలను ఎంపిక చేసుకోవచ్చు.

పఠనం లేక విలువలు పతనం

'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం'లో ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

సాక్షి,విజయవాడ: పుస్తక పఠనం తగ్గడంతో మానవ విలువలు తగ్గిపోతున్నాయని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవంలో తొలిరోజు 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అనే అంశంపై వివిధ పార్టీ నేతలు ప్రసంగించారు. ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుస్తకాలకు వెలకట్టలేమని, పుస్తకానికి మించిన ఖజానా లేదన్నారు. డాక్టర్ చదవాల్సిన తాను కారల్‌మార్క్స్ రచించిన 'దాస్ క్యాపిటల్' చదివి ప్రేరణకు గురయ్యాయన్నారు. ఆ తరువాత అగ్రికల్చరల్ ఎకనామిక్స్‌ను చదివానని చెప్పారు. స్వామినాథన్ రాసిన 'ప్రావర్టీ ఎమాంగ్ ప్లెంటీ' అనే పుస్తకం తనలో అనేక ఆలోచనలు రేకెత్తించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాజకీయవేత్తలను మూడు తరాలుగా చూడవచ్చని ఆయన వివరించారు.

పుస్తక పఠనంతో మార్పు : కె.రామచంద్రమూర్తి

సమావేశానికి అధ్యక్షత వహించిన 'సాక్షి' ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశం ప్రేరణ కలిగిస్తుందన్నారు. ఈ ప్రేరణతో తమ జీవనశైలిని మార్చుకున్నవారే.. తమ లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. ఈ మార్పు తెచ్చే శక్తి పుస్తకానికి ఉందన్నారు. మహోద్యమాలు నడిపిన వారంతా పుస్తక ప్రియులేనన్నారు. స్వాతంత్ర్య సమరంలో ప్రతి.. నాయకుడు ఒక రచయితే, వ్యక్తే, మేధావేనని చెప్పారు. సమాజాన్ని, దేశాన్ని అర్థం చేసుకోవడానికి, భవిష్యత్తుకు బాటలు వేయడానికి పుస్తకమే తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. పుస్తకానికి, రాజకీయానికి మధ్య దూరం పెరుగుతూ వచ్చిందన్నారు. పుస్తకాల వల్ల ప్రభావితమైన రాజకీయ నాయకుడికి, పుస్తకం స్పర్శ తెలియని నాయకుడికి తేడా తెలిసిపోతుందన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు. పక్కన మాట్లాడుతున్న సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి. చిత్రంలో ఉమామహేశ్వరరావు, నారాయణ తదితరులు

చిన్నప్పుడు గణపతి భక్తుడిని : నారాయణ

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ చిన్నప్పుడు గణపతి భక్తుడినని, తరువాత యద్దనపూడి సులోచనారాణి అభిమాన పాఠకుడినని, విద్యార్థి సంఘంలో చేరాక శ్రీశ్రీ రచనలు చదివానని తెలిపారు. మాక్సిమ్ గోర్కి రాసిన 'అమ్మ', చలం రాసిన 'మైదానం' వంటి రచనలు చదివానని తెలిపారు. మార్పును సమాజానికి అనుకూలం చేయడానికి బదులు, వాటిని ఏకపక్షంగా వ్యతిరేకించడం తప్పన్నారు.

– బీజేపీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతిరాజా మాట్లాడుతూ డిజిటల్ యుగం కావడంతో పుస్తకాలకు ప్రాధాన్యత తగ్గుతోందన్నారు. కార్పొరేట్ విద్యావిధానం వల్ల పుస్తక పఠనం మందగించిందని చెప్పారు.

– సీపీఎం నాయకుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా జీవితంలో 'ఏకే గోపాలన్' అనే పుస్తకం తనను బాగా ప్రభావితం చేసిందన్నారు. ఈ సమావేశంలో పుస్తక మహోత్సవం నిర్వాహకుడు బాబ్జీ, ఎమెస్కో విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పుస్తక మహోత్సవ ఏర్పాటులో యోగి కీలకం'

సాక్షి,విజయవాడ: విజయవాడలో పుస్తక మహోత్సవం ఏర్పాటులో ప్రముఖ ప్రచురణకర్త యూఎస్ యోగి కీలకపాత్ర పోషించారని నవ్యాంధ్ర పుస్తక సంబరాలు సమన్వయకర్త ఎమెస్కో విజయకుమార్ తెలిపారు. స్థానిక స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవం తొలిరోజు సోమవారం 'యూఎస్ యోగి సంస్మరణ సభ' జరిగింది. విజయకుమార్ మాట్లాడుతూ విజయవాడలో పబ్లిషర్స్ అసోసియేషన్ ఉండేదని, దానికి రామ్మోహనరావు కీలక పాత్ర పోషించారన్నారు. తరువాత దానికి తనను అధ్యక్షుడిగా, యోగిని కార్యదర్శిగా ఎన్నుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఆ తరువాత పుస్తక మహోత్సవం ప్రారంభించామని తెలిపారు. యోగా నిర్వాహకుడు యోగానంద్ మాట్లాడుతూ సీవీవీ యోగాను ఆయన అభ్యసించడమే కాకుండా వాటిద్వారా వచ్చే ఫలితాలను పదిమందికీ పంచేందుకు కృషిచేశారని కొనియాడారు. సమావేశంలో వినయభూషణరావు తదితరులు పాల్గొన్నారు.



కడదాకా నీవెంటే..

ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!

తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?

'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు

'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు

'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె


పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రలో
ఎమ్మెల్యేలు నారాయణస్వామి





అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
ో గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
ంతులు నింపాలనే లక్ష్యం
ం.

ులు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
ం, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

EDUCATION

■జనవరి 18 డిగ్రీ(Dis)తో ఆంధ్రా యూనివర్శిటి OneSitting/పూర్వవిద్యలేకండా 2 1/2 సం॥రాల B.Sc, B.Com, BA, B.Techలను ఒకే సం॥లో ఇంటర్,10thలనుపాస్‌తో పొందుటకై.9346446079 [G-676338]

■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-676311]

■డైరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC, B.Ed, UGP.Ed, B.P.Ed, HPT, TPT. 9133510357,9441579357,95333 32611 [G-676375]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-691]

REALESTATE

■కొత్త సంవత్సర శుభాకాంక్షలతో సెంటు రూ.165000 కొత్తగా నిర్మిస్తున్న సబ్ రిజిస్ట్రార్, కాలేజి, ఇళ్ళకు 0.04kmలో30అ॥రోడ్డు,కరెంటు, ల్యాండ్ కన్వర్షన్ తోఒకప్లాట్‌మీపిల్లలకుఇచ్చేసంపద 9000679320 [G-618191]

FLAT FOR SALE

■గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250Sft గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగినది. Bank లోన్ సౌకర్యం మరియు తియ్యని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ అండ్ డెవలపర్స్. Ph: 9346441024 [G-661]

LAND FOR SALE

■గుంటూరు సిటీ గోరంట్ల తూర్పుబజార్ లోని శివాలయం ప్రక్కన 192 చ॥గ॥ తూర్పుఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు✆9866334809, 9177377803 [G-676705]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

LEASE WANTED

■స్పోర్ట్స్ అకాడమి నిమిత్తము పలకలూరు రోడ్డు రింగ్‌రోడ్డు, అమరావతి రోడ్డు పరిసర ప్రాంతములలో 4ఎకరములు లీజుకు కావలెను. సంప్రదించండి. 99485 25695, 91007 71634 [G-676418]

SERVICES

BUSINESS OFFER

■వయస్సుతో నిమిత్తం లేని ఎటువంటి పెట్టుబడి లేని బిజినెస్ చేయాలన్న ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి సువర్ణ అవకాశం. సంప్ర॥ 7989688520 [G-623]

■అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం సంపాదించుకునే వ్యాపార అవకాశం. Part Time & Full Time 18సం॥ నిండిన వారు సంప్రదించండి. ఫోన్ః 91001 62146 [G-1926]

AGRI BUSINESS

■పెట్టుబడి మాది. ఆదాయం మీది. మంచి నాణ్యత గల సేంద్రీయ (ఆర్గానిక్) ఎరువులు మార్కెటింగ్ ద్వారా ఆదాయం పొందండి. రైతు మిత్ర పాయింట్ కొరకు సంప్రదించండి. రైతుమిత్ర ఆర్గానిక్స్ ✆ 9121998277, 9121514173. [B-0886526]

క్రొవ్వొత్తుల తయారీ

■ శ్రీ క్యాండిల్స్ తెనాలి. క్రొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. అచ్చు, మైనం అమ్మబడును. తయారు చేసిన క్యాండిల్స్ కొనబడును. 73827 49492 [G-696640]

GOLD FINANCE



■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 70956 15131 [G-676378]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-676307]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర॥ ✆ 95813 29448. [B-699562]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 98852 29347 [B-6125]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం॥ 7060175010, 7060156940 [C-885023]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

WANTED

■కాల్ సెంటర్‌లో కస్టమర్ కేర్ జాబ్స్ Age:19-30, Qul:ఇంటర్-PG జీతంః 9000p/m స్త్రీ/పురుషులు కావలెను. సంప్రదించండి. 97049 60166 [G-676420]

■యడ్లపాడు నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. జీః10వేలు అః10th, రూం ఫ్రీ, క్యాంటిన్ వసతి కలదు. సంప్ర॥ 95020 87373 [G-676715]

■గుంటూరులో నూతనంగా ప్రారంభించబడిన ఆఫీసు నందు పార్ట్‌టైమ్(2గ॥), ఫుల్‌టైమ్ (5గ॥) అవకాశాలు కలవు. Qul: 10th, inter, Degree, PG. etc., Ph: 8142754989 [G-1307]

■ డి.బి.ఫ్యాషన్ నందు సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్ హెల్పర్స్ కావలయును. బయోడేటాతో సంప్రదించవలయును. 92460 39751. అడ్రస్ ః అరండల్ పేట, 4వలైను, మెయిన్‌రోడ్, గుంటూరు. [G-649]

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీకి మీ ఇంటి వద్దనే పార్ట్‌టైం పోస్టల్ కవర్ల పై అడ్రస్ వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వారం పేమెంట్స్. సంప్రః రాజు. Ph: 99516 09949 [G-676337]

■కం॥ఆపరేటర్స్, అకౌంటెంట్స్, రిసెప్షనిస్ట్ టెలీకాలర్స్, సూ॥వైజర్స్, మనీరికవరీ, ఎగ్జిక్యూటివ్స్, ఇన్‌ఛార్జెస్, ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్. అ:7th-PG✆7993976590 [G-676380]

■గుంటూరు అతిథి గృహపుడ్స్‌లో పిండి వంటలు తయారు చేయుటకు మహిళలు(హెల్పర్స్) కావలెను. Time: 9am to 6pm./జీతంః7000/-, ఆటో చార్జి రూ.20/- ✆ 98489 10000 [G-1933]

■గుంటూరు లక్ష్మీపురం మాంటిస్సోరి E.M స్కూల్ నందు పనిచేయుటకు ఆయాలు, వ్యాన్‌క్లీనర్స్ మరియు వాచ్‌మెన్ ఫ్యామిలి (భార్య భర్త మాత్రమే) కావలెను. సంప్ర॥ 81214 00100 [G-1081]


■Wanted Fulltime Lady Faculty to teach MS-Office, DTP, & Part Time Faculty to teach C, Multimedia, Tally and all other subjects. Bright Computers ✆9494499254 [G-676704]

■ప్రముఖ హాస్పిటల్ గుంటూరు నందు పని చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (MBA) మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను✆9100059706, 9100059705 [G-676383]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్ (34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు. ఉచితభోజన వసతి.అర్హతః10thఆపైన, వయస్సుః 18-30 సం॥ ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్రః 8125894085, 8142282564 [G-611950]

■గ్రామీణప్రాంతములో నివసించే యువతీ/యువకులకు ఉపాధితోకూడిన శిక్షణ తరగతులు ప్రారంభమైనవి.భోజనం&హాస్టల్‌వసతిఉచితంEdujobs academy pvt. ltd 9493920917, 7989581807 [G-676389]



■Wanted Graduates. Interested People Contact: 8106566577 [G-676388]

■గుంటూరులోని బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, వెయిటర్స్, సప్లయర్స్ కావలెను. వసతి+భోజన సదుపాయం కలదు. సంప్ర॥ 7032784260 [G-500]

■ప్రముఖ బ్యాంక్ నందు పర్సనల్ లోన్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హతః డిగ్రీ-M.Tech Salary: 10,000 + అలవెన్స్ + Ince. సంప్ర॥ 91601 82188 [G-613]

■చిలకలూరిపేట TVS Showroom నందు పని చేయుటకు ఆసక్తి గల యువకులు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సేల్స్ పరంగా ఇన్‌సెంటివ్. 90591 95027 [G-618194]

■మీ జిల్లాల్లోని ప్ర॥ ప్రై॥ LTD కం॥లకు సూ॥వైజర్స్, ప్యాకర్స్, ITI ఆల్‌ట్రేడ్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. జీతం : 13,500/- ఆపైన + O.T కలదు. బో॥ 2 వేలు. రూం+భో॥ ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■ అకౌంటెంట్లు, డిటిపి ఆపరేటర్లు కావలెను. అనుభవంగల లేడీ అకౌంటెంట్లు, డిటిపి ఆపరేటర్లు కావలెను. మాంటిస్సోరి కాలేజి, Opp: ఆల్ ఇండియా రేడియోస్టేషన్, బందరు రోడ్డు, విజయవాడ [B-0926681]

■ Work from Home. are you Looking for part time Jobs? Cont : ✆ 9985352849, 9985336827. [B-595830]

■ ట్రైనింగ్ విత్ ప్లేస్‌మెంట్. మా వద్ద A/cలు, సిసి టివి కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు ప్రింటర్స్, రిపేరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. రూం + భోజనం ఫ్రీ. ✆ 9160963361, 0866-6622218. [B-595831]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు ఆటో నగర్, మంగళగిరి, విజయవాడ మధ్య ప్రాంతాలలో 12, 8 గం॥ డ్యూటీ, వ॥ 45సం॥లోపు. Qly: 10thP/f. ✆ 9490248039, 9490380213. [B-595837]

■ ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■అతితక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి, కొత్త రికార్డ్స్ రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. ✆ 7702965741. [T-2611]

■ పవర్‌ప్లాంట్ నందు పర్మినెంట్‌గా చేయుటకు ITI, డిప్లమా, B.Tech (ALL) Any డిగ్రీ. స్త్రీ/పు కావలెను. ఫ్రీ రూమ్, భోజనం కాలదు. జీతం: 20వేలు. సంప్ర: 7036151783. [M-598533]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ రీజినల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 9010583302 ✤ పిడుగురాళ్ల - 9010001840 ✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704 ✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9010962225 ✤ మంగళగిరి - 99122 20356

హ్యాపీ.. న్యూ ఇయర్!




సార్.. ఏదీ ఊదండి!

సాక్షి, గుంటూరు : 2018 నూతన సంవత్సరానికి నగరవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ యువత రోడ్లపైకి వచ్చి సందడి చేసింది. కేక్ కటింగ్‌లతో, సెల్ఫీలు దిగుతూ న్యూ ఇయర్‌కి వెల్‌కమ్ చెప్పారు. బైక్‌లపై తిరుగుతూ కనిపించిన ప్రతి ఒక్కరికి హ్యాపీ న్యూ ఇయర్ చెబుతూ హుషారుగా గడిపారు. పలుచోట్ల యువత చేష్టలు శృతి మించడంతో పోలీసులు వారిని కట్టడి చేశారు.



2018 ఫస్ట్ సెల్ఫీ



బందోబస్తులో పోలీసులు



రోడ్లపై కేరింతలతో సందడి చేస్తున్న యువత



బైక్‌లపై ఖుషీ ఖుషీగా..



ముగ్గురు ఎక్కారు. ఫొటో తీయండి

వైద్యుల అలసత్వంతోనే రోగి మృతి!

- జీజీహెచ్‌లో మృతుడి బంధువుల ఆందోళన
- అదే వార్డులో వైద్యం సరిగా అందడం లేదని పలువురు రోగి సహాయకుల ఆవేదన



సూపరింటెండెంట్‌తో వాదిస్తున్న బర్హాన్ ఉద్దీన్ బంధువులు



బర్హాన్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి హమదున్

గుంటూరు ఈస్ట్ : అత్యవసర సమయంలో వైద్యులు హాజరు కాని కారణంగానే రోగి మృతి చెందాడని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జీజీహెచ్‌లో మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. మృతుడి తల్లి హమదున్ తెలిపిన వివరాల ప్రకారం.. కారంపూడికి చెందిన షేక్ దస్తగిరి, హమదున్‌లకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు షేక్ బుర్హాన్ ఉద్దీన్ (37) బతుకుదెరువు కోసం రెండేళ్ల క్రితం గుంటూరు ముఫ్తీబజారులో నివాసం ఉంటూ పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నెల రోజుల క్రితం కిడ్నీ వ్యాధికి గురవడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. పేదరికం కారణంగా తదుపరి చికిత్స కోసం 15 రోజుల క్రితం జీజీహెచ్‌కు వచ్చాడు. 219వ వార్డులో వైద్యులు అతనికి చికిత్స చేస్తున్నారు. సోమవారం బర్హాన్ ఉద్దీన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. కుటుంబ సభ్యులు నర్సుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే మధ్యాహ్నం వరకు వైద్యులు ఎవరూ హాజరు కాలేదు. కుటుంబ సభ్యులు నర్సులను పదే పదే సంప్రదించినా ఫలితం లేకుండాపోయింది. కొంతసేపటికి బర్హాన్ ఉద్దీన్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో జీజీహెచ్‌కు వచ్చి ఆందోళనకు దిగారు. బర్హాన్ ఉద్దీన్‌కు ప్రాణాలు పోయేంత జబ్బులు ఏమీ లేవని, కేవలం అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు వైద్యులు హాజరు కానందు వల్లే మృతి చెందాడని ఆందోళన వ్యక్తం చేశారు. వారంతా జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజునాయుడు చాంబర్‌కు వెళ్లి ఆందోళన తెలిపారు. సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకుని మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతుడికి భార్య రహమతున్నీసా, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ముగ్గురూ చిన్నారులు కావడంతో వారి భవిష్యత్ ఏమిటని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

షుగర్ ఇంజక్షన్లు వేయడం లేదు

అదే వార్డులో తీవ్ర ఆయాసం జబ్బుతో చికిత్స పొందుతున్న పి.బూసిరెడ్డి అనే రోగి భార్య పద్మ తన భర్తకు శుక్రవారం నుంచి ఇప్పటి వరకు షుగర్ ఇంజక్షన్లు వేయడం లేదని ఆరోపించింది. బీపీ ఎక్కువైనప్పుడు వైద్యుడు హాజరు కాకపోవడంతో తాను పదే పదే ఆందోళన వ్యక్తం చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. పలు వైద్య పరీక్షలు బయట చేయించమని వైద్యులు సూచించడంతో ల్యాబ్‌లో రూ.1,350లు ఖర్చయిందని తెలిపింది.

మూడు రోజులు నేలపైనే..

అదే వార్డులో చికిత్స పొందుతున్న తెనాలికి చెందిన షేక్ అమర్‌బాషా కుమారుడు సబ్దార్ మాట్లాడుతూ తన తండ్రిని రెండు వారాల క్రితం అత్యవసర పరిస్థితుల్లో జీజీహెచ్‌లో చేర్పిస్తే మూడు రోజులు నేలమీదే ఉంచి వైద్యం చేశారని చెప్పాడు. అవసరమైన సెలైన్లు ఎక్కించడం లేదని తాము ఆందోళన వ్యక్తం చేస్తే కొన్ని గంటల తర్వాత సెలైన్ ఎక్కిస్తున్నారని ఆరోపించాడు. ఒకోసారి రక్తం రివర్స్ ఎక్కుతుంటే నర్సులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, చివరకు తామే సెలైన్ తీసి సరి చేసుకుంటున్నామని వాపోయాడు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

ముఖ్యమంత్రిని కలసిన రూరల్ ఎస్పీ



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు

గుంటూరు : రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకటప్పలనాయుడు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రేంజ్ డీఐజీ కేవీవీ గోపాలరావును క్యాంపు కార్యాలయంలో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.

నేటి నుంచి ప్రీమియర్ నంబర్ల వేలం

నగరంపాలెం (గుంటూరు) : గుంటూరు ఆర్‌టీఏ పరిధిలో మంగళవారం నుంచి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నంబర్ల వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఉప రవాణా కమిషనర్ జీసీ రాజరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫ్‌లైన్ ఏపీ07డీజీ సిరీస్‌లో జనవరి 2వ తేదీ 999, 555, 567, 789, 909, 4వ తేదీ 777, 222, 306, 1188, 3699, 6వ తేదీ 4444, 786, 818, 4545, 5678, 9వ తేదీ 5555, 4554, 4567, 6336, 6789, 11వ తేదీ 6666, 6336, 6633, 7227, 9009, 15వ తేదీ 888, 9099, 7722, 8118, 4599 నంబర్ల వేలం నిర్వహిస్తారు. వీటికి డీలర్ల వద్ద రూ.100 చెల్లించకుండా ఆఫ్‌లైన్‌లో నంబర్లు తీసుకొనదలచిన వారు అర్హులు. అలాగే, ఆన్‌లైన్‌లోని ఏపీ07డీఆర్ సిరీస్‌లో జనవరి 3వ తేదీ 1, 333, 2222, 369, 1111 5వ తేదీ 9, 555, 123, 444, 1116, 8వ తేదీ 999, 666, 222, 567, 3, 7, 10వ తేదీ 99, 777, 888, 786, 5, 6, 12వ తేదీ 111, 234, 306, 405, 789, 16వ తేదీ 818, 909, 1188, 1234, 1314, 18వ తేదీ 1818, 1899, 2277, 2345 నంబర్లకు వేలం నిర్వహిస్తారు. ఈ ప్రీమియం నంబర్లకు డీలర్ల వద్ద రూ.100 ఫీజు చెల్లించిన వారు మాత్రమే అర్హులు. ఆసక్తి కలవారు రవాణా శాఖ కార్యాలయంలో సంప్రదించాలి.

ఇంటర్ పరీక్షల స్క్వాడ్‌లో అవకాశమివ్వండి

ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపక సంఘం



ఆర్‌ఐవో రామచంద్రరావుకు వినతి పత్రం సమర్పిస్తున్న కాంట్రాక్టు అధ్యాపక సంఘ నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ సమయంలో స్క్వాడ్, శాఖాధికారులుగా కాంట్రాక్టు అధ్యాపకులకూ అవకాశం కల్పించాలని కోరుతూ ఆర్‌ఐవో జెడ్‌ఎస్ రామచంద్రరావుకు ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపక సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సాంబశివపేటలోని ఆర్‌ఐవో కార్యాలయంలో రామచంద్రరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. 18 ఏళ్ళుగా పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను సీనియారిటీ ప్రాతిపదికన స్క్వాడ్, డీవోలుగా నియమించేందుకు పరిశీలించాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి. పురుషోత్తమరావు, ప్రధాన కార్యదర్శి కె. సాంబశివరావు, కోశాధికారి కె. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah

School Assistant,
ZPHS, Kammakandriga,
Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex

10th Class Special
Biology (EM)

etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*
A. Nicotine and Pyrethroids.
iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*
A. Fruits and flowers
iv) *Name the alkaloid which is used to prevent malaria.*
A. Quinine

‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘స్వాతంత్ర్యపు జెండా’ గేయ రచయిత ఎవరు?
   1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
   2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
   3) శంకరంబాడి సుందరాచార్య
   4) గరిమెళ్ల సత్యనారాయణ
2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
   1) కృష్ణపక్షం 2) ఊర్వశి
   3) ప్రవాసం 4) రుద్రవీణ
3. ‘జారిన గుండె’ పాఠ్యభాగ రచయిత?
   1) మధురాంతకం నరేంద్ర
   2) మధురాంతకం రాజారాం
   3) శాంతి నారాయణ
   4) మధురాంతకం మహేంద్ర
4. ‘జారిన గుండె’ పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
   1) నెల్లూరు 2) కడప
   3) చిత్తూరు 4) గుంటూరు
5. సుమతి శతకకర్త ఎవరు?
   1) సోమన 2) బద్దెన
   3) మారన 4) మంచెన
6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
   1) తేటగీతి 2) ఆటవెలది
   3) చంపకమాల 4) కందం
7. ‘ఒరులేయని యొనరించిన
   నరవర! యప్రియము తనమనంబునకగు తా
   నొరులకు నవిసేయకునికి
   పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్’
   ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
   1) బద్దెన 2) తిక్కన
   3) వేమన 4) ఎర్రన
8. ‘మ్రోగిన గంటలు’ పాఠ్యభాగ రచయిత?
   1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
   3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ
9. కరుణశ్రీ అసలు పేరు?
   1) జంధ్యాల శంకరశాస్త్రి
   2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
   3) జంధ్యాల రామశాస్త్రి
   4) జంధ్యాల పాపయ్యశాస్త్రి
10. ఆరుద్ర అసలు పేరు?
    1) భాగవతుల శంకరశాస్త్రి
    2) భాగవతుల సదానంద శాస్త్రి
    3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
    4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి
11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, గేయకావ్యం
    2) గేయకావ్యం, పద కవిత్వం
    3) గేయకావ్యం, వచన కవిత
    4) వచన కావ్యం, పద్య కవిత
12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
    1) డాక్టరేట్ 2) డి. లిట్.
    3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద
13. ‘కుసుమోపదేశం’ పాఠ్యభాగ రచయిత?
    1) దాశరథి కృష్ణమాచార్యులు
    2) వానమామలై వరదాచార్యులు
    3) కాళోజీ నారాయణ రావు
    4) కరుణశ్రీ
14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
    1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
    3) మధురకవి 4) పైవన్నీ
15. వానమామలై వరదాచార్యుల రచనలు ‘పోతన చరిత్రం’ ‘రైతుబిడ్డ’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, బుర్రకథ
    2) గేయకావ్యం, పద్యకావ్యం
    3) వచన కావ్యం, బుర్రకథ
    4) పద్యకావ్యం, హరికథ
16. ‘గువ్వల చెన్న శతకం’ పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) తేటగీతి 2) ఆటవెలది
    3) ఉత్పలమాల 4) కందం
17. ‘సుభాషిత రత్నావళి’ శతక రచయిత?
    1) ఎలకూచి బాలసరస్వతి
    2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
    4) వీరేశలింగం పంతులు
18. ‘కలిమిగల లోభికన్నను
    విలసితముగ పేద మేలు వితరణి యైనన్..’
    అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
    1) వేమన 2) సుమతి
    3) గువ్వల చెన్న శతకం
    4) కుమారి శతకం
19. జాషువా రచించిన ‘శిల్పి’ పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
    1) రెండో భాగం 2) మూడో భాగం
    3) ఐదో భాగం 4) మొదటి భాగం
20. ‘అతిథి మర్యాద’ పాఠ్యభాగ రచయిత?
    1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
    3) స్మితశ్రీ 4) హితశ్రీ
21. ఉషశ్రీ పూర్తిపేరు?
    1) చామర్తి కనకయ్య
    2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
    3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
    4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ
22. నరసింహ శతకకర్త ఎవరు?
    1) మారద వెంకయ్య
    2) శేషప్ప కవి
    3) గోగులపాటి కూర్మనాథ కవి
    4) ఉత్పల సత్యనారాయణాచార్యులు
23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) ఉత్పలమాల 2) చంపకమాల
    3) సీసం 4) కందం
24. ‘పత్రికొకటియున్న పదివేల సైన్యమూ
    పత్రికొక్కటున్న మిత్రకోటి..’
    అని చెప్పిన శతకకర్త?
    1) వేమన 2) బద్దెన
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) గువ్వల చెన్నడు
25. సభారంజన శతకకర్త ఎవరు?
    1) నార్ల వెంకటేశ్వరరావు
    2) ఏలూరుపాటి అనంతరామయ్య
    3) పక్కి వెంకట నరసయ్య
    4) గుండవరపు లక్ష్మీనారాయణ
26. ‘సభారంజక శతకం’ ఏ ఛందస్సులో ఉంది?
    1) తేటగీతి 2) కందం
    3) ఆటవెలది 4) చంపకమాల
27. ‘మిత్ర సాహస్రి’ శతక కర్త?
    1) మారద వెంకయ్య
    2) కంచర్ల గోపన్న
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) కొండూరి వీర రాఘవాచార్యులు
28. ‘మిత్ర సాహస్రి’ శతకం ఏ ఛందస్సులో ఉంది?
    1) కందం 2) ఉత్పలమాల
    3) ఆటవెలది 4) సీసం
29. ‘చదువు జీర్ణమైన స్వాంతంబు పండును
    తిండి జీర్ణమైన నిండు బలము..’
    ఈ పాదాలు ఏ శతకం లోనివి?
    1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
    3) సభారంజన శతకం
    4) మిత్ర సాహస్రి శతకం
30. నండూరి సుబ్బారావు రచించిన ‘హద్దులు–హద్దులు’ పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
    1) కథానిక 2) నాటిక
    3) నాటకం 4) గల్పిక
31. శ్రీశ్రీ ‘ప్రతిజ్ఞ’ ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
    3) మహా ప్రస్థానం 4) సిప్రాలి
32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
    1) జయభేరి 2) ప్రతిజ్ఞ
    3) నవ కవిత 4) దేశ చరిత్రలు
33. ‘మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం’ అని పలికిన ఆధునిక కవి?
    1) దాశరథి 2) సినారె
    3) శ్రీశ్రీ 4) ఆరుద్ర
34. శ్రీశ్రీ ‘చైతన్య స్రవంతి పద్ధతి’ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
    1) రేడియో నాటికలు
    2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
    4) చరమరాత్రి కథలు
35. ‘గులాబీ అత్తరు’ కథానిక రచయిత ఎవరు?
    1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
    2) వేలూరి శివరామశాస్త్రి
    3) మాడపాటి హనుమంతరావు
    4) మునిమాణిక్యం నరసింహారావు
36. ‘ప్రకృతి ఒడిలో’ పాఠ్యభాగ రచయిత?
    1) ఎ.బి.కె. ప్రసాద్
    2) నార్ల వెంకటేశ్వరరావు
    3) కొడవటిగంటి కుటుంబరావు
    4) నండూరి రామ్మోహనరావు
37. ‘సందేశం’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) దాశరథి 2) బోయి భీమన్న
    3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి
38. ‘కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు’ అనే స్వీయ చరిత్ర ఎవరిది?
    1) బోయి భీమన్న
    2) తుమ్మల సీతారామమూర్తి
    3) ఎస్.టి. జ్ఞానానంద కవి
    4) జాషువా
39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
    1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
    3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర
40. ‘ఎందుకు పారేస్తా నాన్నా!’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) మునిమాణిక్యం నరసింహారావు
41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
    1) కుంకుడాకు 2) ఎంపు
    3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ
42. ‘కళింగ కథానికలు’ సంపాదకులు ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) గెంటాడ గౌరినాయుడు
43. ‘ప్రకటన’ పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) గోరువంకలు 2) తిలక్ కథలు
    3) అమృతం కురిసిన రాత్రి
    4) తిలక్ నాటికలు
44. తిలక్ రచనలు ‘అమృతం కురిసిన రాత్రి’ ‘సుశీల పెళ్లి’ వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, కథానిక
    2) వచన కవిత్వం, నాటిక
    3) గేయకావ్యం, కథానిక
    4) ఖండకావ్యం, నాటకం
45. తిలక్ ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
    1) మూర్తిదేవీ పురస్కారం
    2) కబీర్ సమ్మాన్ పురస్కారం
    3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
    4) జ్ఞానపీఠ్ పురస్కారం
46. ‘ఆలోచనం’ పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
    1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
    3) మహేంద్రోదయం 4) రుద్రవీణ
47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి ‘కేంద్ర సాహిత్య అకాడమీ’ పురస్కారం లభించింది?
    1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
    3) తిమిరంతో సమరం 4) పునర్నవం
48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
    1) విశ్వనాథ సత్యనారాయణ
    2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
    3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
    4) దాశరథి
49. ‘కరపత్రం’ పాఠ్యభాగ మూల రచయిత?
    1) ఆచార్య జి. నాగయ్య
    2) ఆచార్య గల్లా చలపతి
    3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
    4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి
50. తిక్కన ‘నిర్వచనోత్తర రామాయణం’ ఏ కోవకు చెందిన కావ్యం?
    1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
    3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం
51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
    1) పాల్కురికి సోమనాథుడు
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య
52. ‘రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరం పరోత్తుంగ’ అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
    1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
    3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం
53. ‘రామదాసు’గా పేరొందిన శతకకర్త?
    1) మారద వెంకయ్య
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
    4) కంచర్ల గోపన్న
54. రాజశేఖర శతకకర్త ఎవరు?
    1) బమ్మెర పోతన 2) ధూర్జటి
    3) సత్యవోలు సుందర కవి
    4) అయ్యలరాజు రామభద్రుడు
55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
    1) కూచిమంచి తిమ్మకవి
    2) పోతన 3) పాల్కురికి సోమన
    4) ధూర్జటి
56. ‘గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?’ అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
    1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
    3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం
57. ‘ఆడిన మాట’ పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
    1) హరిశ్చంద్రోపాఖ్యానం
    2) భోజరాజీయం 3) శివతాండవం
    4) ఆంధ్రావళి
58. అనంతామాత్యుడు రచించిన ‘భోజరాజీయం’ ‘రసార్ణవం’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
    1) కథాకావ్యం, ఛందోగ్రంథం
    2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
    3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
    4) గేయకావ్యం, ఛందోగ్రంథం
59. ‘స్వభాష’ పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
    2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
    3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
    4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి
60. పానుగంటి రచించిన ‘సారంగ ధర’, ‘సాక్షి’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
    2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
    3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
    4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ‘క్లాట్ – 2018’ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..

- **అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

తపాలా బీమాతో భరోసా



మంగళగిరి హెడ్ పోస్టాఫీసు, (ఇన్‌సెట్‌లో) హెడ్ పోస్ట్ మాస్టర్ కుకునూరు లోకనాథం

తాడేపల్లి రూరల్: గ్రామీణుల కోసం భారతీయ తపాలా శాఖ అనేక కొత్త బీమా పథకాలను అమలు చేస్తోంది. సరైన ప్రచారం, అవగాహన లేకపోవడంతో చాలా మంది సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తపాలాశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలు, వాటి ఉపయోగాలపై ప్రచారం నిర్వహించేందుకు మంగళగిరి హెడ్ పోస్టాఫీస్ అధికారి కుకునూరు లోకనాథం నడుం బిగించారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. పథకాల వివరాలు ఆయన మాటల్లో..

ప్రయో జనం

సువిధ

తక్కువ ప్రీమియంతో ఈ పథకంలో చేరి ఆపై ప్రీమియం ఎంతైనా పెంచుకునే వెసులుబాటు సువిధ బీమా పథకంలో ఉంది. ఈ పథకానికి 19 సంవత్సరాల నుంచి 55 ఏళ్ల మధ్య గల స్త్రీ, పురుషులు అర్హులు. ఇందులోనూ బీమా మొత్తం కనిష్టంగా రూ.10వేలు, గరిష్టంగా రూ.5లక్షల వరకు చేసుకునే అవకాశం ఉంది. ఐదేళ్ల తర్వాత చెల్లించిన ప్రీమియంపై రుణం లభిస్తుంది.

చిల్డ్రన్స్

ఇది పిల్లలకు వర్తించే బీమా పథకం. ఐదేళ్ల నుంచి 20 ఏళ్ల లోపు వయసు కలిగిన పిల్లలకు రూ.10వేల నుంచి రూ.5లక్షల వరకు పాలసీ చేసుకోవచ్చు. రూ.లక్ష బీమా చేయించుకుంటే నెలకు ప్రీమియం రూ.965 నుంచి రూ.1015 వరకు చెల్లించాల్సి ఉంటుంది. బీమా చెల్లించే తల్లి లేదా తండ్రి మరణిస్తే అప్పటి నుంచి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. గడువు ముగిసిన తర్వాత బీమా మెచ్యూరిటీ మొత్తాన్ని పిల్లలకు చెల్లిస్తారు.

సురక్ష

ఈ పథకం 19 నుంచి 55 ఏళ్ల స్త్రీ, పురుషులకు వర్తిస్తుంది. కనిష్టంగా రూ.10వేల నుంచి గరిష్టంగా రూ.5 లక్షల వరకు బీమా చేసుకోవచ్చు. వయసును బట్టి ప్రీమియం ఉంటుంది. లబ్ధిదారులు మరణిస్తే పూర్తి బీమా మొత్తాన్ని నామినీకి చెల్లిస్తారు. బీమా ప్రీమియంపై రుణ సదుపాయం ఉంటుంది. ఈ పథకం దరఖాస్తులు పోస్టాఫీసుల్లో ఉచితంగా లభిస్తాయి. దరఖాస్తుతో పాటు బీమా చేయించుకునే వ్యక్తి వయసు ధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్‌లు, పాస్‌పోర్టు ఫొటోలు తప్పనిసరిగా జతపరచాల్సి ఉంటుంది. వీటితోపాటు సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన వంటి అనేక ఇతర పథకాలు అమలులో ఉన్నాయి. ఆయా పథకాల గురించి పోస్టాఫీసుల్లో సమగ్ర వివరాలు అందిస్తారు.

గ్రామప్రియ

మనీ బ్యాక్ పాలసీని పోలిన ఈ బీమాను 19 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన వారు చేసుకోవచ్చు. రూ.లక్ష బీమా చేయిస్తే రూ.965 నుంచి రూ.1015 వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పాలసీ చేసిన నాలుగేళ్లకు 10 శాతం, ఏడేళ్లకు 20శాతం బీమా సొమ్ము లబ్ధిదారునికి చేరుతుంది.

సుమంగళ్

ఇది పూర్తిగా మనీ బ్యాక్ పాలసీ. 15 నుంచి 20 ఏళ్ల కాలపరిమితి తర్వాత 20 శాతం చొప్పున బీమా సొమ్ము అందుతుంది. చివరిగా 40 శాతం సొమ్ముతో పాటు బోనస్ అందిస్తారు. 19 నుంచి 55 ఏళ్ల మధ్య వయసున్న వారెవరైనా అర్హులు. ఐదేళ్ల తర్వాత రుణ సౌకర్యం వర్తిస్తుంది.

సంతోష్

ఈ పథకంలో చేరితే బీమా గడువు ముగిసిన వెంటనే సొమ్ము పొందవచ్చు. లబ్ధిదారుల మరణాంతరం వరకు బీమా సొమ్ము కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. బీమా ప్రారంభమైన ఐదేళ్ల తర్వాత ప్రీమియం చెల్లింపులు నిలిపే వెసులుబాటూ ఉంది. ఈ పాలసీకి కూడా 19 నుంచి 55 ఏళ్ల వయసు ఉన్నవారు అర్హులు. ప్రతి ఏటా రూ.లక్షకు రూ.5,800 బోనస్ లభిస్తుంది.

వ్యాపారంపై నిఘా

జీఎస్‌టీ ముసుగులో వ్యాపారులు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. ప్రతి వస్తువుపై వస్తు సేవా పన్ను వినియోగదారుడి నుంచి వసూలు చేస్తున్నారు. బిల్లులు మాత్రం ఇవ్వకుండా కథ నడిపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండి కోడుతున్నారు. ఈ వ్యవహారంపై వాణిజ్య పన్నుల శాఖ దృష్టి సారించింది. వ్యాపార లావాదేవీలపై నిఘా పెట్టింది.



- వ్యాపారస్తుల లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్న వాణిజ్య పన్నులశాఖ
- బిల్లులు ఇవ్వకపోతే భారీ జరిమానాలు..
- నాలుగు నెలల్లో రూ.కోటి వసూలు

సాక్షి,విజయవాడ:

లావాదేవీల్లో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై వాణిజ్య పన్నుల శాఖాధికారులు దృష్టి సారించారు. గత సెప్టెంబర్ నుంచి డెకాయిట్ దాడులు నిర్వహిస్తున్నారు. బిల్లులు ఇవ్వడం లేదని అనుమానం వచ్చిన వ్యాపారి వద్దకు తమ సిబ్బందినే కస్టమర్లుగా పంపుతారు. వారు సరుకు కొనుగోలు చేసి బయటకు వచ్చిన తర్వాత వారినీ తీసుకుని వెనుక్కు వెళ్లి బిల్లు ఎందుకు ఇవ్వలేదో వ్యాపారస్తుడిని ప్రశ్నించి, అతనికి భారీగా జరిమానాలు వేస్తున్నారు. ఒక్కో వ్యాపారస్తుడు నుంచి సుమారు రూ.20 వేలు వరకు జరిమానాగా వసూలు చేస్తున్నారు. అదే సమయంలో అతను రోజూ ఎంతమందికి బిల్లులు ఇస్తున్నాడు, ఎంత వ్యాపారం చేస్తున్నాడో ఆరా తీస్తున్నారు. ఒకే సారి పెద్ద మొత్తాల్లో జరిమానా చెల్లించాల్సి రావడంతో వ్యాపారస్తులు భయపడి జీఎస్టీని వేరుగా చూపిస్తూ బిల్లులు ఇస్తున్నారు.

ఎలక్ట్రీకల్, కిరాణా, హోటళ్లలో బిల్లులు నిల్..

నాలుగు నెలలుగా సుమారు 667 దాడులు నిర్వహించారు. ఇందులో అన్ని రకాల వ్యాపారాలు ఉన్నప్పటికీ, ఎక్కువగా హోటళ్లు, కిరాణా, ఎలక్ట్రికల్స్ రంగాల్లోని వ్యాపారస్తులు బిల్లులు ఇవ్వడం లేదని వాణిజ్య పన్నుల శాఖాధికారులు గుర్తించారు. వీరిపైనే ఎక్కువ దాడులు చేశారు. గత సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు డివిజన్–1 పరిధిలో 221 దాడులు నిర్వహించి రూ.26.80 లక్షలు వసూలు చేశారు. డివిజన్–2 పరిధిలో 446 దాడులు చేసి రూ.79.44 లక్షలు వసూలు చేశారు. రాబోయే రోజుల్లో ఈ దాడులు మరింత ముమ్మరం చేయనున్నట్లు ఆ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వ్యాపారులు ప్రభుత్వ నిబంధన ప్రకారం లావాదేవీలు నిర్వహించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లు స్పష్టం చేస్తున్నారు.

21న 'సినీ' అవార్డుల ప్రదానం



బ్రోచర్‌ను ఆవిష్కరించిన పొత్తూరి రంగారావు, చంద్రబాబు, మోహనరావు, మురళీకృష్ణ

పాతగుంటూరు: కళాదర్బార్ అమరావతి, దాసరి కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు పొత్తూరి రంగారావు సాంస్కృతిక రంగంలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ నెల 21న వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో సోమవారం ఆ వివరాలు ఆయన విలేకరులకు చెప్పారు. 16 మంది సినీ ప్రముఖులకు ఫిలిం అవార్డులు, నగరంలోని వివిధ రంగాలలోని ప్రముఖులు 16 మందికి కళాజ్యోతి పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఫిలిం అవార్డులు ప్రముఖ సినీ నటులు రాజేంద్రప్రసాద్, రాధిక, సుమన్, ప్రభ, ఆర్.నారాయణమూర్తి, రోజారమణి, శివాజీరాజా, మధుమణి, సన, గీతాసింగ్, రాధా ప్రశాంతి, గాయకులు దివి మోహనకృష్ణ, రేవంత్, కల్పన, విజయలక్ష్మి, మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి, కళాజ్యోతి పురస్కారాలను ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, ప్రముఖులు మాదాల సుధాకర్, ఎ.మాణిక్యవేలు, కోవెలమూడి రవీంద్ర, మట్టుపల్లి శివప్రసాద్, డాక్టర్ పి.వి.రాఘవశర్మ, డాక్టర్ ఎన్.శరత్‌చంద్రకుమార్, మద్దాళిగిరి, మన్నవ సుబ్బారావు, డాక్టర్ బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, టి.అరుణ్‌కుమార్, రావి గోపాలకృష్ణ, గంటా పున్నారావు, కంచెర్ల రవిచంద్ర, పోలు సాంబశివరావుకు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సినీ సంగీత విభావరి, మిమిక్రీ, హాస్యవల్లరి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.మోహనరావు, జె.మురళీకృష్ణ, బి.చంద్రబాబు పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

కావలి: కావలిలోని విశ్వోదయ విద్యాసంస్థలకు చెందిన విట్స్, వెక్ ఇంజినీరింగ్ కళాశాలల ఆధ్వర్యంలో శనివారం జాతీయస్థాయి అండర్–16 టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగే డీఆర్ స్మారక టెన్నిస్ టోర్నమెంట్‌కు 14 రాష్ట్రాలకు చెందిన 128 మంది క్రీడాకారులు హాజరయ్యారు. రెండు రోజులుగా జరిగిన క్వాలిఫై మ్యాచ్‌ల్లో విజేతలైన వారికి కూడా పాయింట్లు కేటాయించారు. తొలిరోజు జరిగిన 49 మ్యాచ్‌ల్లో బాలురు 32 మంది, బాలికలు 32 మంది విజేతలుగా జయకేతనం ఎగరేశారు. బాలికల విభాగంలో రేష్మ (కర్ణాటక) అనీషసాయి (ఆంధ్రప్రదేశ్)పై 6–2, 6–2 స్కోర్‌తో విజయం సాధించారు. బాలుర విభాగంలో అర్జున్ (తమిళనాడు) అనంతమణి (ఆంధ్రప్రదేశ్)పై 6–2,5–7,6–1 స్కోర్‌తో గెలుపొందారు. నిత్‌లాన్(కర్ణాటక) రోషన్‌కుమార్ (ఆంధ్రప్రదేశ్)పై 6–4,7–5 స్కోర్‌తో విజయం సాధించారు. విశాల్ శేర్వాణ్ (కర్నాటక) ఆదిత్య (ఆంధ్రప్రదేశ్)పై 6–3, 6–3 స్కోర్‌తో గెలుపొందారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, టోర్నమెంట్ నిర్వాహకులు దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, దొడ్ల విద్యాధరకుమార్‌రెడ్డి, లిఖిత్ రెడ్డి, విశ్రాంత జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ సి.లక్ష్మీ నరసారెడ్డి పాల్గొన్నారు.

అమరేశ్వరుని సన్నిధిలో పూనం మాలకొండయ్య

అమరావతి(పెదకూరపాడు): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కమిషన్ పూనం మాల కొండయ్య సోమవారం అమరావతిలో అమరేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆమెకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వస్త్రాలు బహూకరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

సర్వే ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం క్యాలెండర్–2018ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆవిష్కరించారు. సోమవారం ఉదయం సీఎస్ చాంబర్‌లో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.చిరంజీవిరావు, రౌతు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరించిన సీఎం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) 2018 మీడియా డైరీని ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. వెలగపూడి సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కోటి శ్రీనివాస్, ఫెడరేషన్ నగర కార్యదర్శి షేక్ ఖాజావలి పాల్గొన్నారు.

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.


కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.



అంకెలు కలపండి




రంగులు వేయండి






ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



అపరాలకు రాం..రాం!

డెల్టాలో మళ్లీ మొక్కజొన్నకు ఆదరణ

తెగుళ్లు, ధరల పతనంతో అనివార్యం

తెనాలి:

కృష్ణాపశ్చిమ డెల్టాలో రబీ సీజనులో పంటల సాగులో అన్నదాతలు పంట మార్పిడికి మొగ్గుచూపారు. మొక్కజొన్న, జొన్న పంటల సాగుకు మళ్లారు. పెట్టుబడులు తక్కువ, నీటి తడులతో పెద్దగా పనిలేని మినుము, పెసర స్థానంలో ఇందుకు భిన్నమైన మొక్కజొన్న సాగును ఎంచుకోవటం గమనించాల్సిన అంశం. రబీలో పంటకాలువలు నుంచి నీటి విడుదలకు అవకాశం లేదని తెలిసినా, ప్రత్యామ్నాయంగా ఈ పంటను ఎంచుకోవాల్సిన అనివార్యత ఏర్పడింది. మినుములకు మార్కెట్‌లో ధర దయనీయంగా ఉండటం, తెగుళ్ల తలపోటు మరో కారణం. ఫలితంగా మళ్లీ పశ్చిమడెల్టా మొక్కజొన్న విస్తారమవుతోంది.

పల్లాకు తెగులును తట్టుకోలేక..

పశ్చిమ డెల్టాలోని మాగాణి భూముల్లో ప్రధానమైన వరి పంట తర్వాత రెండో పంటగా సంప్రదాయంగా మినుము, పెసర పంటలను సాగు చేస్తుండేవారు. దేశవాళీతోపాటు హైబ్రీడ్ రకాలనూ ఆదరించారు. అనుకోని రీతిలో వచ్చిన 'పల్లాకు' తెగులు మినుమును తీవ్రంగా దెబ్బతీసింది. పురుగుమందులకూ లొంగలేదు. దీంతో తల్లడిల్లిన రైతులకు ఏం చేయాలో అర్థంకాలేదు. ఆ మధనంలోంచే మొక్కజొన్న తట్టింది. మెట్టభూములకు పరిమితమైన మొక్కజొన్నను మాగాణి భూముల్లో వేయటం ఆరంభించారు. చిత్రంగా 'జీరో టిల్లేజ్'లో విత్తారు. డెల్టా రైతుల ప్రయోగం



తెనాలి సమీపంలోని శిరిపురం వద్ద మొక్కజొన్న విత్తుతున్న కూలీలు

విజయవంతమైంది. అద్భుతమైన దిగుబడులు సాధించటం ఆరంభించారు. జాతీయ సగటుకు మించిన ఉత్పాదకతతో ఢిల్లీలోని శాస్త్రవేత్తలను ఆకర్షించారు. ఏటా ఈ పంట విస్తరిస్తూ, పశ్చిమడెల్టాలోనే 2 లక్షల ఎకరాలకు విస్తరించింది. నాలుగు పర్యాయాలు నీటి తడులు అవసరం, విత్తనాల్నుంచి, గింజ ఇంటికి చేరేవరకు పెట్టుబడులు బెడద ఎక్కువే.

సాగునీటిపై హామీలేకున్నా..

ప్రస్తుత రబీలో మళ్లీ మొక్కజొన్నకేసి రైతులు మొగ్గుచూపారు. పెట్టుబడులు అధికమైనా, సాగునీటిపై హామీలేకున్నా మొక్కజొన్న సాగు చేపట్టారు. చెరువు, కాలువపక్క, పొలంలో బోరు వంటి అవకాశాలుండి నీటికి ఇబ్బంది లేదని భావించిన రైతులు మొక్కజొన్న వేయగా, ఏమాత్రం వీలుపడని రైతులు జొన్న సాగు చేపట్టారు. పశ్చిమడెల్టాలో మొక్కజొన్న లక్ష ఎకరాల్లో, జొన్న 75 వేల ఎకరాలకు మించి సాగుచేసేలా పరిస్థితి కనిపిస్తోంది. ఖరీఫ్ పంట ముందుగా చేతికొచ్చిన తెనాలి వ్యవసాయ సబ్‌డివిజనులో ఇప్పటికే 55 వేల ఎకరాల్లో మొక్కజొన్న 40 వేల ఎకరాల్లో జొన్న వేశారు. అంటే సబ్‌డివిజను పరిధిలోని విస్తీర్ణంలో 95 శాతం ఈ పంటలే వేశారన్నమాట. మొక్కజొన్న విత్తనాలు 98–9 కిలోలు రూ.1600 నుంచి రూ.2000 వరకు ఉండగా, ఎకరాలో విత్తేందుకు రూ.1800 వరకు ఖర్చవుతోంది. జొన్నకు విత్తనాలు, విత్తేందుకు రూ.1700 వరకు వ్యయమవుతోంది. మొక్కజొన్నకు 20–25 రోజులకోసారి చొప్పున నాలుగు నీటితడులు అవసరంకాగా, జొన్నకు రెండుసార్లు నీరిస్తే సరిపోతుంది. 120 రోజుల పంటకాలం గల మొక్కజొన్న 35–45 క్వింటాళ్ల దిగుబడినీ, 95 రోజుల పంట జొన్న 20–25 క్వింటాళ్లనిస్తుంది.

మద్దతు కరువు

పుష్కరకాల విరామం తర్వాత పల్లాకు తెగులును తట్టుకొనే మినుము రకాలు రావటం, మార్కెట్‌లో మినుము క్వింటాలు రూ.12–14 వేలు పలకటంతో పంటల సాగు విధానం మారింది. తక్కువ పెట్టుబడులతో సాగుచేసే మినుములు ఎక్కువ లాభదాయకమన్న భావనతో మూడు, నాలుగేళ్లుగా అపరాలకేసి మళ్లారు. ఆమేరకు మొక్కజొన్న విస్తీర్ణం తగ్గిపోయింది. ఇకపై డెల్టాలో అంతర్థానం కాగలదన్న అభిప్రాయం వ్యక్తమైంది. మళ్లీ ఇంతలోనే పరిస్థితి తిరగబడింది. మినుములకు మార్కెట్లో మద్దతు కరవైంది. క్వింటాలు రూ.3500–రూ.4000 మధ్య ఊగిసలాడటం మినహా, పెరిగే సూచనలు కనిపించకుండా పోయాయి.

యార్డుకు 28,082 బస్తాల మిర్చి రాక

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 28,082 బస్తాలు మిర్చి రాగా, గత నిల్వలతో కలిపి 26,761 బస్తాలు మిర్చి అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాళ్లకు రూ.3,000 నుంచి రూ.9,500 వరకు ధర లభించింది. నాన్ ఏసీ ప్రత్యేక రకాలకు రూ.3,200 నుంచి రూ.10,500 వరకు ధర పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాళ్లకు రూ.3,100 నుంచి రూ.9,400 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.3,700 నుంచి రూ.9,500 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.500 నుంచి రూ.5,000 వరకు ధర లభించింది. యార్డులో ఇంకా 6,699 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై చైతన్యం అవసరం



చిలకలూరిపేటటౌన్: పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే తమ శాఖ డైరెక్టర్ మాదిరెడ్డి ప్రతాప్‌కుమార్ సైకిల్ యాత్ర చేపట్టారని స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీఎస్పీ రాధాకృష్ణ అన్నారు. డీజీ ప్రతాప్ ఆధ్వర్యంలో చేపట్టిన అధికారులు, సిబ్బంది సైకిల్ యాత్ర సోమవారం పట్టణానికి చేరుకుంది. ఏఎంసీ చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, ఆయన కోడలు రజని బృంద సభ్యులకు స్వాగతం పలికి డ్రైఫ్రూట్స్ అందజేసి అభినందించారు.

బాలుడు తప్పిపోయాడని ఫిర్యాదు



బాలముకుంద (ఫైల్)

పెదకాకాని: పెదకాకానితోటలో జరిగే ప్రార్థనలకు పిల్లలతో వచ్చిన తల్లి బాలుడు కనిపించకపోవడంతో లబోదిబోమంటూ పోలీసుస్టేషన్‌కు చేరుకున్న సంఘటన పెదకాకానిలో చోటు చేసుకుంది. నూతన సంవత్సరం పురస్కరించుకుని పెదకాకాని తోటకు విజయవాడ కృష్ణలంకకు చెందిన చిల్లా వరలక్ష్మి కుమార్తె పాపని, కుమారుడు బాలముకుందను వెంటపెట్టుకొని సోమవారం వచ్చింది. ప్రార్థనలు ముగించుకుని భోజనం చేశారు. అనంతరం కుమార్తె ఆశీర్వాద నూనె డబ్బా తెచ్చేందుకు కౌంటర్ వద్దకు వెళ్లింది. కుమార్తె వచ్చేసరికి కుమారుడి బాలముకుందతో తల్లి ప్రార్థన చేసుకునేందుకు కూర్చుంది. పైకి లేచి చూసేసరికి మూడేళ్ల బాబు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా జాడ తెలియలేదు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీహెచ్ చంద్రమౌళి తెలిపారు.

నేడు ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యసేవలు నిలిపివేత

గుంటూరు మెడికల్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యసేవలను నిలిపివేయనున్నారు. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ గుంటూరు నగర అధ్యక్షుడు డాక్టర్ గడ్డం వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యవసర వైద్యసేవలు మినహా అన్ని వైద్యసేవలను నిలిపివేస్తున్నామని డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటు ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమైందన్నారు. పేద, సాధారణ ప్రజానీకం ఆరోగ్యానికి నష్టం కలిగించే పద్ధతులను కేంద్రం అమలు చేస్తుందన్నారు. ఆయుర్వేదం, హోమియో వైద్యులంతా ఒక ఏడాదిపాటు సాధారణ శిక్షణ తీసుకుని అల్లోపతి వైద్యం చేసేందుకు కేంద్రం అనుమతిస్తున్నట్లు వెల్లడించారు. ఎంబీబీఎస్ ఉత్తీర్ణత చెందిన వారు తిరిగి ప్రభుత్వం నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందకపోతే వైద్యుడిగా ప్రాక్టీస్ చేసేందుకు అనర్హుడిగా కేంద్రం నూతనంగా నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా మంగళవారం గుంటూరు జీజీహెచ్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు.

యువత చెంతకే డ్రైవింగ్ లైసెన్సులు

- రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎల్ఎల్ఆర్ పరీక్షలు
- ప్రతి వారం ఒక కళాశాలలో నిర్వహణ

నగరంపాలెం(గుంటూరు): యువతకు సులభ పద్ధతిలోనే డ్రైవింగ్ లైసెన్సుల జారీ చేసే పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రస్తుతం రవాణా శాఖలో డ్రైవింగ్ లైసెన్సుల రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానం అమలు కావటంతో కార్యాలయాలకు, మీ సేవలకు రాకుండానే వ్యక్తిగతంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దీంతో రాష్ట్ర రవాణా శాఖ అర్హత గల విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా నిర్వహించే లెర్నింగ్ లైసెన్సు టెస్టులు కళాశాలలోనే నిర్వహించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా తొలి దశలో ప్రతి జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ టెస్టులు నిర్వహించి అర్హులందరికీ డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారులను గత రెండు నెలల క్రితం ఆదేశించారు.

అక్కడికక్కడే ఎల్ఆర్ మంజూరు

ఇంజినీరింగ్ కళాశాలలో ఎల్ఎల్ఆర్ టెస్ట్‌కి కేవలం విద్యార్థుల ఆధార్ నంబరు, బయోమెట్రిక్ డివైజ్‌పై ఫింగర్ ఉంచటం ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. రవాణాశాఖ అధికారులు ఎల్ఎల్ఆర్ టెస్ట్ నిర్వహించే రోజును వారం ముందే ఎంపిక చేసిన ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యానికి అర్హులను పరీక్ష నిర్వహించే రోజు ఆధార్ కార్డులతో హాజరు కావల్సిందిగా సమాచారం అందిస్తారు. ఎల్ఎల్ఆర్ టెస్ట్‌కి సంబంధించి రోడ్ సిగ్నల్స్, రూల్స్ ఆఫ్ రోడ్ రెగ్యులైజేషన్, జనరల్ డ్రైవింగ్ ప్రిన్సిపల్స్ యూజర్ గైడ్ అందిస్తారు. జిల్లాలోని ప్రతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎల్ఎల్ఆర్ టెస్ట్‌లను ప్రతి ఒక వారం ఒక చోట నిర్వహించటానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా ఉప రవాణా కమిషనర్ జీసీ రాజరత్నం తెలిపారు.

వినూత్న పథకాల అమలు సోనోవిజన్ ప్రత్యేకత

లక్కీడ్రా విజేత ముజాహిద్

పటమట(విజయవాడతూర్పు):

ప్రతి ఏడాది వినియోగదారులలో చైతన్యం తీసుకురావటానికి, కష్టమర్లకు వినూత్న పథకాలు అమలు చేయటం సోనోవిజన్ ప్రత్యేకతని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం పటమట సెంటర్‌లోని సోనోవిజన్ షో రూంలో మొదటి లక్కీ డ్రా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రాష్ట్రంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్ షో రూం సోనోవిజన్ అని, అందరికన్నా తక్కువ ధరలకు, నాణ్యమైన సర్వీస్ అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ భాస్కరమూర్తి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సంస్థ ఎప్పుడూ అగ్రస్థానంలో ఉంటుందని, నమ్మకమైన సేవలు అందిస్తూ ఇటు వినియోగదారుల మన్ననలు అందుకుంటున్నామని పేర్కొన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర సేల్ సందర్భంగా కొనుగోలుదారులకు 26 లక్కీ ఖరీదైన కార్డును బహుమతిగా అందిస్తున్నామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేసి లక్కీడ్రా తీశారు.



లక్కీ డ్రా తీస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

డ్రాలో గొల్లపూడికి చెందిన షేక్ ముజాహిద్ (కూపన్ నెం.078528) మొదటి బహుమతిగా హోండా అమేజ్ కారును గెలుపొందారు. నున్నకు చెందిన నాగసురేష్ (కూపన్ నెం.008057) ఎల్ఈడీ టీవీని, పటమటకు చెందిన మల్లీశ్వరి రవి (కూపన్ నెం.135521) రిఫ్రిజిరేటర్‌ను గెలుపొందారని ప్రకటించారు. విజేతలకు త్వరలోనే బహుమతులు అందిస్తామని తెలిపారు. పలువురు షో రూం సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

కలుపు నివారణతో చీడపీడలు దూరం

వరి



వరి సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన నారును వాడుకోవాలి. దాళ్వా సాగులో వివిధ తెగుళ్ల ఆశించడం వల్ల నారుసరిగా ఎదగకపోవడం, పూర్తిగా ఎండిపోవటం వంటివి జరుగుతాయి. అయితే ఆరోగ్యవంతమైన నారు పెరుగుదలకు సస్యరక్షణ పాటించాలి.

- తెగులు సోకని పంట నుంచి సేకరించిన విత్తనాన్ని మాత్రమే నారు పోయటానికి వినియోగించాలి.
- నారు పోయటానికి వాడే విత్తనాన్ని ముందుగా శుభ్రపరచి తర్వాత విత్తన శుద్ధి చేయాలి.
- నారుముడిని పెంచే ప్రదేశం చుట్టూ గడ్డి లేకుండా శుభ్రం చేయాలి.
- ఎదిగే నారుని తెగుళ్ల ఆశించిన వెంటనే తగిన శిలీంధ్ర నాశినులను వాడి నివారించాలి.
- దాళ్వా వరి నాడిమళ్లలో అగ్గితెగులు అధికంగా ఆశిస్తుంది గనుక దాని నివారణకు ట్రైసైక్లోజోల్ 75 శాతం పొడిమందును 0.6 శాతం చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- మచ్చ తెగులు ఆశించినట్లయితే మ్యాంకోజెట్ 50 శాతం 2.5 గ్రాములు చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ

ఈ వారం వ్యవసాయ సూచనలు

చేయాలి.

- తెగుళ్లు, పురుగులు ఎక్కువగా వ్యాపించకుండా ఉండాలంటే నారుముడిలో ఊద వంటి కలుపును ఎప్పకప్పుడు నివారించాలి.

మినుము/పెసర

- మెట్ట భూముల్లో అక్టోబర్ వేసిన పెసర, మినుము పైరును తామర పురుగు తెల్లదోమ ఆశించి నష్టం కలుగజేస్తాయి. వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేస్తాయి.
- తామర పురుగు నివారణకు ఎసిఫేట్ గ్రాము లేదా ఫిప్రోనిల్ 1.5 మిల్లీలీటర్లు లేదా డైమిథోయేట్ 2.0 మిల్లీలీటర్లు లేదా థయోమిథాక్సామ్ 0.2 గ్రాములు లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు ఎదో ఒక మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 1.5 మిల్లీలీటర్లు లేక ఎసిఫేట్ గ్రాము లేక ప్రొఫెనో ఫాస్ 1.5 మిల్లీలీటర్లు లేక ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేక మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేదా డైమిథోయేట్ 2.0 మిల్లీలీటర్లు లేదా మీథైల్ ఓ డెమటాన్ 2.0 మిల్లీలీటర్లు ఏదైనా ఒక మందును లీటరు నీటిలో కలుపుకొని పిచికారీ చేయవలెను.
- పల్లాకు తెగులు, ఆకుముడత తెగుళ్ల ఆశించిన మొక్కలను తొలిదశలోనే గమనించి వాటిని పీకివేసి, తెగులు వ్యాప్తి కారకాలైన రసంపీల్చు పురుగులను నివారించాలి.

పత్తిలో మజ్జిగ తెగులు

- మజ్జిగ తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకము లీటరుకు 3గ్రాములు చొప్పున లేదా కార్బన్‌డిజమ్ లీటరుకు గ్రాము కలిపి పిచికారీ చేసుకోవాలి.
- పత్తి పంట తీత దశలో ఉండి ఆకులు వాడినట్లుగా కనిపిస్తుంది. కావున, తెగులు మందు లేదా పురుగు మందు పిచికారీ చేయునపుడు, పోటాషియం నైట్రేట్ (13:0:45) కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా పంటకు నత్రజని పొటాష్ అంది పంట బావుండటమే కాకుండా, వేసిన పురుగు, తెగులు మందు సమర్థవంతంగా పనిచేస్తుంది.

మొక్కజొన్న

మొక్కజొన్న పంటను రబీ కోస్తా జిల్లాల్లో జనవరి 15 వరకు విత్తుకోవచ్చు.

- ఎకరానికి 8 కిలోల విత్తనం వాడాలి. నేల స్వభావాన్ని బట్టి ఎకరానికి 26,666 నుంచి 33,333 మొక్కల సాంద్రత ఉండేలా చూడాలి. నిర్దేశత మొక్కల సాంద్రత ఉన్నప్పుడు కండె బరువు 250 నుంచి 270 గ్రాములు ఉంటుంది.
- దుక్కి చేసిన నేలలో 75 సెంటీమీటర్లు లేదా 60 సెంటీమీటకెంల ఉండునట్లు తూర్పు పడమరలకు బోదెలు చేసుకోవాలి.
- విత్తనాన్ని బోదెకు ఒక వైపున పై నుంచి 1/3 వ వంతు ఎత్తులో 20 సెంటీమీటర్ల దూరంలో విత్తుకోవాలి.

చెరకు

- ఖరీఫ్ పంట కాలంలో ఆరుతడి పంట లేదా స్వల్ప కాలిక వరిసాగు చేసిన రైతు లు తదుపరి చెరకు పంట సాగు నిమితమై నేల తయారీ పనులు మొదలు పెట్టుకోవాలి.

నీటికి కలిపి పిచికారీ చేయాలి

- ఆకు ముడత, లద్దె పురుగు నివారణకి క్వినాల్ఫాస్ 400 మిల్లీలీటర్లు ఎదిగిన పురుగుల నివారణకి థయోడికార్బ్ 200 గ్రాములు లేదా న్యూవల్యూరాన్ 200 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి.
- పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 10 రోజుల తర్వాత పై మందును మరోసారి పిచికారీ చేసినట్టితే పురుగులను పూర్తిగా నివారణ చేయవచ్చును.

మాఘీ జొన్న

- పూత సమయంలో లేదా గింజ ఏర్పడే దశలో వర్షాలు కురిసినట్లయితే గింజ బూజు, బంక కారు తెగుళ్ల ఏర్పడడానికి అవకాశం ఉంది కాబట్టి వాటి నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలి.
- నివారణకు ప్రొపికొనజోల్ మందును 0.5 మిల్లీలీటర్లు లీటరు నీటిలో కలిపి పూత దశలో, గింజ ఏర్పడే దశలో వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీచేసుకోవాలి.

వేరుశనగ

- వేరుశనగ 25 నుంచి 30 రోజుల దశలో ఉన్నప్పుడు పచ్చదోమ, ఆకు తినే పురుగులైన ఆకుముడత, పొగాకు లద్దె పురుగు, శనగపచ్చ పురుగు ఆశించే ఆవకాశం ఉంటుంది.
- పచ్చదోమ నివారణకు డైమిథోయేట్ 400 మిల్లీలీటర్లు లేదా ఇమిడాక్లోప్రిడ్ 60 మిల్లీలీటర్లు అసిటామిప్రైడ్ 60 గ్రాములు 200 లీటరు

మరిన్ని వివరాలకు దగ్గరలోని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లేదా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ను సంప్రదించగలరు.
రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఉచిత ఫోన్ కాల్‌కు కూడా కాల్ చేయవచ్చు 1800 425 0430

డా. కె. రాజారెడ్డి,
విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్.జి. రంగా వవ్యవసాయ విశ్వవిద్యాలయము
గుంటూరు – 522509.

నగదు అందక అవస్థలు

- జూన్ నుంచి నిలిచిపోయిన నిధులు
- ఇబ్బంది పడుతున్న కేజీబీవీ విద్యార్థినులు

సత్తెనపల్లి: జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో చదువుకున్న విద్యార్థినులకు కాస్మోటిక్స్ నగదు విడుదల ఈ ఏడాది జూన్ నుంచి నిలిచిపోయింది. అలంకరణతో పాటు రుతురుమాళ్ళను తల్లిదండ్రులే కొనుగోలు చేసి ఇవ్వాల్సిన పరిస్థితి నెలకుంది. వీటి నగదు విడుదల విషయంలో నిర్లక్ష్యం ఎవరిదైనా బాలికలకు శాపంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 24 కేజీబీవీలు ఉన్నాయి. వీటిలో మొత్తం 4932 మంది విద్యార్థినులు ఆరో తరగతి నుంచి పదోతరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారు. బాలికా విద్యను ప్రోత్సాహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఏ పర్యవేక్షణలో ఈ విద్యాలయాలను నిర్వహిస్తున్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలతో పాటు చదువు మధ్యలో మానేసిన వారికి పూర్తి స్థాయిలో వసతి కల్పించి విద్యను అందించాలన్నదే ప్రభుత్వ ఆశయం. ఇందులో భాగంగా విద్యార్థినులకు అవసరమైన కాస్మోటిక్స్ నగదును విడుదల చేస్తున్నారు. వీరికి నిత్యావసరమైన వాటిల్లో పౌడర్, తలకు రాసుకునే నూనె, సబ్బు, బొట్టు, షాంపులతోపాటు రుతురుమాళ్ళు ఉంటాయి. కాస్మోటిక్స్ వస్తువులు కొనుగోళ్ళకు ఒక్కో విద్యార్థినికి నెలకు రూ.100 చొప్పున కేటాయిస్తారు. ఇలా ఇస్తున్న సొమ్ము పక్కదారి పడుతుండడంతో నేరుగా ప్రభుత్వమే కాస్మోటిక్స్ నిధులను విద్యార్థినుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుంది. ప్రతి విద్యార్థిని వ్యక్తి గత ఖాతాలో కాస్మోటిక్స్ వస్తువుల కొనుగోలుకు నెలకు రూ.100 చొప్పున జమ చేసేవారు. జిల్లా వ్యాప్తంగా 24 కేజీబీవీల్లోని విద్యార్థినుల ఖాతాలకు వీటిని జమ చేసే వారు ఈ ఏడాది జూన్ నుంచి వీటి విడుదల నిలిచిపోయింది. దీంతో ఆడపిల్లలకు అవసరమైన బొట్టు, పౌడర్, సబ్బు, షాంపు ఇలా ప్రతి వస్తువును వారానికి ఒక సారి చూసేందుకు వచ్చే తల్లిదండ్రులు, వారి బంధువులో కొనుగోలు చేసి అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది.



కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం

అధికారులు దృష్టి సారించాల్సిందే

కేజీబీవీ విద్యార్థినులకు కాస్మోటిక్స్ నిధుల విడుదలపై జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. కనీస అవసరాలైన అలంకరణ వస్తువులు కొనుగోలుకు నిధులు లేకపోవడంతో జూన్ నుంచి ఇప్పటి వరకు విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు.

నిధులు విడుదల కాలేదు

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు కాస్మాటిక్స్ నిధులు ఈ ఏడాది విడుదల కాని మాట వాస్తవమే. వారికి చెల్లించాల్సిన అలంకరణ నిధులను వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుంది. బ్యాంక్ ఖాతాలు లేని వారివి ఖాతాలు తెరిపించమని ఆదేశాలు ఇచ్చాం. త్వరలోనే ఈ నిధులు అందరి ఖాతాలకు జమ చేస్తాం.

– డి.రోజ్‌లిన్, డీసీడీవో, గుంటూరు

నిర్లక్ష్యం ఖరీదు రూ.1.35 కోట్లు

- బ్యాంకు ఖాతాలోనే నిధులు
- మందులు కొనుగోలు చేయకుండా తాత్సారం
- ఏడాదిన్నరగా టెండర్లు పిలవని వైనం

గుంటూరు మెడికల్: గ్రామీణ పేద రోగులు ఏదైనా రోగం వచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే వారికి కావాల్సిన మందులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించింది. అయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ బడ్జెట్‌ను వినియోగించి రోగులకు కావాల్సిన మందులను కొనుగోలు చేయకుండా తాత్సారం చేస్తున్నారు. సుమారు ఏడాదిన్నరగా మందుల కొనుగోలుకు ఇచ్చిన రూ.1.35 కోట్ల బడ్జెట్ బ్యాంకు ఖాతాలోనే మగ్గిపోతుంది. రాజధాని జిల్లాలోనే వైద్యాధికారులు ఇలా నిర్లక్ష్యంగా ఉంటూ నిధులు మురిగిపోయేలా చేస్తూ పేద రోగుల ఇక్కట్లు పట్టించుకోకుండా చోద్యం చూస్తూ ఉండటం పలు విమర్శలకు తావిస్తుంది.

మూడు నెలలకు రూ.10 లక్షలకు పైగా..

ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మందుల కొనుగోలు కోసం ఇచ్చే బడ్జెట్‌లో నూటికి 80శాతం ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపిఎంఎస్ఐడిసి)కు నిధులు ఇస్తుంది. సదరు సంస్థ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు కొనుగోలు చేసి పంపిస్తుంది. సంస్థ అన్ని రకాల మందులు కొనుగోలు చేయదు. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్య కేంద్రాలకు పదిశాతం బడ్జెట్‌ను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు పదిశాతం బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయిస్తుంది. అత్యవసర మందులు, ఏపీఎంఎస్ఐడీసీ కొనుగోలు చేయని మందులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టెండర్ల ద్వారా కొనుగోలు చేసుకుంటారు. ఇలా గుంటూరు డీఎంహెచ్‌ఓకు ప్రతి మూడు నెలలకు ఒకసారి పది లక్షలకు పైగా బడ్జెట్‌ను ప్రభుత్వం ఇస్తుంది. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖ ఖాతాలో 1.35 లక్షల రూపాయల మందుల బడ్జెట్ ఉంది. ఏడాదిన్నరకు పైగా మందులు కొనుగోలు చేయకుండా వైద్యాధికారులు తాత్సరం చేస్తూ ఉండటంతో నిధులు బ్యాంక్ ఖాతాలోనే మూలుగుతున్నాయి.



డీఎంహెచ్‌ఓ కార్యాలయం

పట్టించుకోని ఇంచార్జి డీఎంహెచ్‌ఓలు...

2017 జనవరి 3 నుంచి నవంబర్ 15 వరకు జిల్లాలో రెగ్యులర్ డీఎంహెచ్‌ఓలు లేకపోవటంతో ఇంచార్జి డీఎంహెచ్‌ఓలు మందుల కొనుగోలు గురించి పట్టించుకోలేదు. కేవలం వారికి లాభాలు కలిగించే అంశాలపైనే దృష్టి పెట్టారు.

మందులు కొనుగోలు చేస్తాం



నెలరోజుల క్రితమే డీఎంహెచ్ఓగా విధుల్లో చేరాను. మందుల కొనుగోలు బడ్జెట్‌ను మిగిలి ఉన్నట్లు ఇటీవల కాలంలో సిబ్బంది నా దృష్టికి తీసుకొచ్చారు. మందుల కొనుగోలు చేసి పేద ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్,
జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

తెగ తాగేశారు..!

- డిసెంబర్ 31న ఒక్కరోజునే జిల్లాలో రూ.7 కోట్ల మద్యం విక్రయం
- మద్యం అమ్మకాల్లో రికార్డు బద్దలు
- నయా సాల్ ఆరంభంలో మందుబాబుల జోరు





ఎస్‌వీఎన్‌కాలనీ(గుంటూరు): ఒకే ఒక్కరోజు ఏకంగా రూ.7 కోట్లకు పైగా అమ్మకాలతో ఎక్సైజ్‌శాఖఖజానాకు కొత్తకళ తెచ్చారు. పాత క్యాలెండర్‌కు వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదిని స్వాగతిస్తూ ఫుల్ ఖుషీ అయ్యారు. మజాను ఆస్వాదించడంలో గుంటూరు ప్రజలు తామేంటో చాటిచెప్పారు. గుంటూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో మొత్తం 17 సర్కిల్‌లు ఉన్నాయి. సాధారణ రోజుల్లో రోజుకు 10వేల బీరు బాక్సులు, 17వేల ఐఎంఎల్ బాక్సులు విక్రయాలు జరుగుతుంటాయి. డిసెంబర్ నెలలో ఈ రికార్డులు రికార్డుస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా గడచిన ఏడాది డిసెంబర్ 25నుంచి 31వతేదీవరకు మొత్తంగా రూ.130కోట్లుమేర మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు లెక్కతేల్చారు.

కలిసొచ్చిన వీకెండ్..

న్యూఇయర్‌కు స్వాగతం పలికేందుకు యువతకు వీకెండ్స్ కలిసొచ్చిన అంశంగా మారింది. శని, ఆదివారాల్లో సెలవు దినాలు కావడంతో యువత ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని మద్యాన్ని కొనుగోలు చేసింది. నగర రోడ్లపై కిక్కిక్కించే సందడి చేయడం గమనార్హం. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వంసైతం మద్యం దుకాణాలకు డిసెంబర్ 31వ తేదీ వరకూ కొన్ని కఠిన నిబంధనలను సరళతరం చేయడంతో నూతన సంవత్సర వేడుకల్లో మద్యం ఏరులై పారిందని చెప్పొచ్చు. పల్నాడు, డెల్టా ప్రాంతాల కన్నా గుంటూరు నగరంలోనే మద్యం అమ్మకాలు పెద్ద ఎత్తున జరిగాయి. అర్ధరాత్రి వరకు మందుప్రియులు బార్లలో గడిపినా పట్టించుకున్న వారు లేరు. ఒక్క డిసెంబర్ 31వ తేదీనే రూ.6- రూ.7 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు అంచనాకు వచ్చారు. రాజధాని జిల్లాగా అవతరించిన తర్వాత ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వలసలు పెరగడంతో మద్యం ప్రియుల సంఖ్య సైతం గణనీయంగా పెరిగిందని ఎక్సైజ్‌శాఖ ఖజానా గలగలలే స్పష్టం చేస్తున్నాయి.

'సాక్షి' పండుగ సంబరాల్లో సిరుల ధార

- నూతన సంవత్సరం మొదటి రోజు వరించిన అదృష్టం
- 8వ రోజు విజేత 'విజేత సూపర్‌మార్కెట్' కస్టమర్ ఎండీ షాహెదా

ఎస్‌వీఎన్‌కాలనీ (గుంటూరు): గుంటూరులో 'సాక్షి' పండుగ సంబరం నూతన సంవత్సరం మొదటి రోజున సిరుల వర్షం కురిపించింది. గుంటూరు మహాత్మాగాంధీ ఇన్నర్ రింగురోడ్డులోని విజయ్ డిజిటల్స్ షోరూంలో సోమవారం 8వ రోజు డ్రా తీసే కార్యక్రమం జరిగింది. ఏడో రోజు డ్రా విజేత వడ్డే ప్రవీణ్‌కుమార్ తన చేతుల మీదుగా 8వ రోజు డ్రా విజేతను ఎంపిక చేశారు. రూ.లక్ష నగదు బహుమతి విజేతగా 'విజేత సూపర్ మార్కెట్' కస్టమర్ ఎం.డీ షాహెదా నిలిచారు.

విజయ్ డిజిటల్స్ చైర్మన్ జవ్వాది గంగాధర్, ఇన్నర్ రింగ రోడ్డు విజేత డిజిటల్స్ మేనేజర్ దొప్పలపూడి దుర్గాప్రసాద్ తదితరులు కన్సొలేషన్ విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో 'సాక్షి' యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి, మేనేజర్ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.



డ్రా తీస్తున్న ఏడో రోజు డ్రా విజేత వడ్డే ప్రవీణ్‌కుమార్, పక్కన విజయ్ డిజిటల్స్ యాజమాన్యం, సిబ్బంది

కొనుగోలుదారుల్లో కొత్త జోష్

గుంటూరులో కొనసాగుతున్న సాక్షి పండుగ సంబరాలు విశేష ప్రజాదరణ పొందుతున్నాయి. ఆశించిన కొనుగోళ్లు లభించడంపై విజయ్ డిజిటల్స్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తోంది. ఏడోరోజు లక్కీడ్రా విజేత వడ్డే ప్రవీణ్‌కుమార్ 'సాక్షి'తో మాట్లాడుతూ పండుగ సంబరాలు కొత్త అనుభూతిని మిగిల్చాయన్నారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు నగదు బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పించడం శుభపరిణామమన్నారు. సంబరాలు ఈ నెల 7 వరకు సాగుతాయని 'సాక్షి' యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి తెలిపారు. సంబరాలకు టీవీ పార్టనర్‌గా 'సాక్షి' టీవీ, రేడియో పార్టనర్‌గా రెడ్ ఎఫ్‌ఎం వ్యవహరిస్తున్నాయి.

స్పాన్సర్లు వీరే..

పండుగ సంబరాలకు ప్రధాన స్పాన్సర్‌గా విజయ్ డిజిటల్స్ వ్యవహరిస్తోంది. స్పాన్సర్‌గా విజేత సూపర్ మార్కెట్, పవర్డ్ బైగా ఆప్షన్ మొబైల్స్, కో-స్పాన్సర్లుగా సరిపూడి సుజుకీ, మూర్తి ఫ్యాషన్స్, కార్పొరేట్ వెంచర్స్, తాగూర్ మోడరన్ రైస్‌మిల్ యాజమాన్యం, గిఫ్ట్ స్పాన్సర్లుగా ట్రిపెక్స్ సోప్స్, స్మార్ట్ లైఫ్, సెల్ కాన్ మొబైల్స్, వైట్ హౌస్ ఫ్యాషన్ ఫర్ మెన్, నిత్యం వంట నూనెలు, బాలాజీ స్వీట్స్ వ్యవహరిస్తున్నాయి.

డ్రా విజేతలు వీరే..

ఎనిమిదో రోజు నిర్వహించిన డ్రాలో విజేత సూపర్ మార్కెట్ కస్టమర్ ఎండీ షాహెదా బంపర్ బహుమతిగా రూ.లక్ష నగదును సొంతం చేసుకున్నారు. మొదటి కన్సొలేషన్ బహుమతిని టి.బాజీ (ఆప్షన్స్ మొబైల్స్) రెండో కన్సొలేషన్ ఆర్.లక్ష్మి (విజేత సూపర్‌మార్కెట్), మూడో కన్సొలేషన్ వై.బ్రహ్మయ్య (విజేత సూపర్‌మార్కెట్) నాలుగో కన్సొలేషన్ ఎం.వెంకటశ్రీరాజ్ (విజేత సూపర్‌మార్కెట్), ఐదో కన్సొలేషన్ ఎస్.అమూల్య (విజేత సూపర్‌మార్కెట్) గెలుపొందారు.

న్యూ ఇయర్ కానుకగా స్వీకరిస్తున్నా..



నేను 'సాక్షి' అభిమానిని. నూతన సంవత్సర ఆఫర్ల సందర్భంగా ఈనెల 30న శంకర్‌విలాస్ విజయ్ డిజిటల్స్‌లో టీవీ కొన్నా. యాజమాన్యం నాకు పండుగ కూపన్ ఇచ్చింది. లక్కీ డ్రాలో నా పేరు వచ్చిందని తెలియగానే సంబర పడ్డా. రూ.లక్ష బంపర్ బహుమతి వరించడం న్యూఇయర్ కానుకగా భావిస్తున్నా. నగదు బహుమతి అందుకోవడం మర్చిపోలేని రోజు.

– వడ్డే ప్రవీణ్‌కుమార్, ఏడో రోజు లక్కీ డ్రా విజేత

కస్టమర్ల ఆసక్తి పెరిగింది



'సాక్షి' పండుగ సంబరాలకు విశేష ప్రజాదరణ లభిస్తోంది. విజయ్ డిజిటల్స్ కస్టమర్లకు ఎక్కువగా బహుమతులు రావడంతో వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలను 'సాక్షి' యాజమాన్యం మాత్రమే చేయగలదని మేం ప్రగాఢంగా విశ్వసిస్తున్నాం. కస్టమర్లలో ఆసక్తి పెరగడంతో మా సేల్స్ కూడా పెరిగాయి. 'సాక్షి'కి కృతజ్ఞతలు.

– జవ్వాది గంగాధర్, చైర్మన్, విజయ్ డిజిటల్స్

జిల్లాలో 17 మంది ఎస్సైల బదిలీ

గుంటూరు: రూరల్ జిల్లా పరిధిలో 17 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ సి.హెచ్.వెంకటప్పలనాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న 11 మందితో పాటు, వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ఎస్సైలు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వీఆర్‌లో ఉన్న ఎ.శేషాచారిను సత్తెనపల్లి –1 టౌన్, ఎన్.కోటేశ్వరరావును మాచర్ల టౌన్, ఎ.గోపికృష్ణను నరసరావుపేట –1 టౌన్, కె.వెంకటేశ్వర్లును నరసరావుపేట –2 టౌన్, ఎం.సంపూర్ణను గుంటూరు రూరల్ మండల పోలీస్ స్టేషన్, పి.వెంకటసుబ్బారావును తెనాలి –1 టౌన్, కె.ఆర్.దుర్గారావును తెనాలి –2 టౌన్, ఎన్.శ్రీనివాసరెడ్డిని తెనాలి –3 టౌన్, షేక్ మస్తాన్‌వలిని తుళ్లూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్, కె.వెంకటేశ్వర్లును తుళ్లూరు ట్రాఫిక్‌కు, ఎ.కృష్ణను తెనాలి పోలీసు కంట్రోల్ రూమ్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా పి.అనిల్‌కుమార్ రెడ్డిని కొల్లూరు పోలీసు స్టేషన్ నుంచి వీఆర్‌కు బదిలీ చేశారు. బాపట్ల టౌన్ పీఎస్ ఎస్.ఐ కె.శ్రీనివాసరెడ్డిని కొల్లిపరకు, నరసరావుపేట ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఉజ్వలకుమార్ తెనాలి రూరల్ పీఎస్‌కు, వినుకొండ టౌన్‌లో పనిచేస్తున్న కె.శ్రీనివాసరావును తుళ్లూరు లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్‌కు, అక్కడ విధులు నిర్వహిస్తున్న షేక్ మొహమ్మద్ షరీఫ్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. వెంటనే రిపోర్టు చేయాలని సూచించారు.

రూరల్ ఎస్పీ అప్పల్నాయుడు ఉత్తర్వులు

రాత్రి 10.30 నుంచి ఉదయం 6 వరకు మాత్రమే

ఫ్రీ కాలింగ్

నెహ్రూనగర్(గుంటూరు): బీఎస్‌ఎన్‌ఎల్ ల్యాండ్ లైన్ వినియోగదారులకు అమలులో ఉన్న ఫ్రీ నైట్ కాలింగ్ సమయాల్లో జనవరి 1వ తేదీ నుంచి మార్పు చేయనున్నట్లు సంస్థ గుంటూరు జీఎం కె.వి.చౌదరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో ఫ్రీ నైట్ కాలింగ్ రాత్రి 9 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు ఉన్న సమయాన్ని సోమవారం నుంచి రాత్రి 10.30 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ కుదిస్తున్నట్లు చెప్పారు. ఆదివారాల్లో యథావిధిగా 24 గంటల ఉచిత కాల్స్ ఆఫర్ వర్తిస్తుందన్నారు.

వైభవంగా నటరాజ స్వామి కల్యాణం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఆరుద్రోత్సవం పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై సోమవారం శివకామసుందరీ సమేత నటరాజ స్వామి వార్షిక కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని నటరాజస్వామి ఆలయంలో ప్రతి ఏటా స్వామి ఆరుద్రోత్సవాలు దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది. కళలకు ఆరాధ్యుడైన నటరాజ స్వామి సతీసమేతంగా వేదికపై ఆశీనులై ఉండగా స్వామికి ప్రీతికరమైన నృత్యగానాలను పలువురు చిన్నారులు ప్రదర్శించారు. అనంతరం శివకామసుందరీ సమేత నటరాజస్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మల్లేశ్వరాలయ ప్రధాన అర్చకులు మల్లయ్యశాస్త్రి పర్యవేక్షించారు. కల్యాణోత్సవానికి నటరాజ స్వామి ఆలయ నిర్మాణకర్తల వంశీకులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. రాత్రి స్వామికి అభిషేకం, విశేష అలంకరణ అనంతరం స్వామిని భక్తులు దర్శించుకున్నారు.



కడదాకా నీవెంటే..




ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టుకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్పసముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డ ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు




'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి